




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 23, ఆగస్టు, 2025

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి కూనంనేని ఎన్నిక

**కొత్తగూడెం ఆర్ సీ,సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మేడ్చెల్ జిల్లా గాజులరామవరంలో మూడు రోజులపాటు జరిగిన మహాసభలో కూనంనేని ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావుపై ఎమ్మెల్యేగా గెలిశారు.

2వ పేజీలో...




### యస్.బిఐటి అటానమస్ కళాశాలలో

## ఘనంగా ముగిసిన ఓరియంటేషన్ కార్యక్రమం



**ఖమ్మం, సూర్య(మేజర్‌న్యూస్) :** స్థానిక స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బిఐటి) అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సహస్ర అవధాని పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని " కృత్రిమ మేధా యుగములో ఇంజనీరింగ్ విద్య "అనే అంశంపై మాట్లాడారు. 5లో..



- ఉపాధిహామీ పని చట్టరీత్యా కల్పించిన హక్కు
- పనుల జాతర-2025 కార్యక్రమంలో పూర్తయిన పనులు ప్రారంభించి, గ్రామసభ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

వివరాలు 2 లో..



### ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత

## ఆస్తులను సృష్టించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఆగష్టు- 22 :** ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు.



## విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) -** విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, వసతి గృహంను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు.

4వ పేజీలో...




### రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే

## యూరియా కొరత

- కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయవద్దు
- యూరియా సరఫరాపై రైతుల సమక్షంలో చర్చకు సిద్ధం
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

2లో



## గిరిజన మహిళల అభివృద్దే లక్ష్యంగా ఐటీడీఏ పనిచేస్తుంది

### భద్రాచలం ఐటీడీఏ పీవో బి, రాహుల్

**భద్రాచలం ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్) -** గిరిజన మహిళల అభివృద్దే లక్ష్యంగా ఐటిడిఏ పని చేస్తుందని భద్రాచలం ఐటీడీ ప్రాజెక్ట్ అధికారిది బి, రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం యందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో

# ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి







మొదటి పేజీ తరువాయి

లబ్దిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు. అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంకుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్లులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు. గ్రామంలో సమస్యలు, పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళల అభివృద్ధే లక్ష్యంగా ఐటీడీఏ పనిచేస్తుంది

మొదటి పేజీ తరువాయి




అడవిలో సేకరించిన ఉత్పత్తులతో పౌష్టికాహార పదార్థాలు తయారుచేసి ఎవరి మీద ఆధారపడకుండా, దళారీల బారిన నుండి మోసపోకుండా గిరిజన మహిళా సంఘాలు సొంతంగానే మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకుంటే తప్పనిసరిగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అయన సూచించారు. ఈ నేపథ్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ గిరిజన మహిళలు తయారుచేసిన న్యూట్రిమిక్స్ ప్రొడక్ట్స్, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, సబ్బులు షాంపూలు ఇతర తినుబండారాలను ఐటిడిఏ అధికారులతో కలసి ఐటిడిఏ పిఓ స్వయంగా పరిశీలించారు. ఇంటివద్దనే ఖాళీగా ఉండకుండా కొంతమంది గిరిజన మహిళలు కలిసి ఒక సొసైటీగా ఏర్పడి ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల వస్తువులను తయారు చేసి అమ్మకాలు జరుపుకొని దానిపై వచ్చిన ఆదాయంతో అభివృద్ధి చెందాలని, పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఐటిడిఏ అధికారులు సహకారం అందిస్తే ఎంఎస్ఎంఈ యూనిట్ గిరిజన మహిళలు వారి యూనిట్లను బలోపేతం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని కోరారు. ఏదాది క్రితం యూనిట్ మహిళలకు సరైన సలహాలు సూచనలు అవగాహన లేకపోవడంతో గిరిజన మహిళలకు సొంతంగా మార్కెట్ సౌకర్యం కల్పించి లాభాలు ఎలా పొందాలో ఐటీడీఏ ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించి, అవగాహన ఐటిడిఏ కల్పించిందన్నారు. నేడు మహిళలు వివిధ రకాల ఆహార పదార్థాలు ప్రజల అభిరుచిని బట్టి తయారుచేసి అమ్మకాలు జరుపుకుంటున్నారని, గిరిజన మహిళలు తయారు చేసే వివిధ ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండి చూడడానికి ప్రజలకు ఆకర్షించే విధంగా తయారుచేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవాలని, తయారు చేస్తున్న వివిధ రకాల ఆహార పదార్థాలు ఐటిడిఏ సంస్థ యజమానుల ద్వారా సలహాలు సూచనలు ఇప్పించి మీ ప్రొడక్ట్స్ ను అన్ని జిల్లాలకు విస్తరించే విధంగా సహకారం అందించడానికి ఐటీడీఏ సంస్థ యజమానులు సహకరిస్తారని, అందుకు మహిళల సహకారం ఉండాలని, అప్పుడు మహిళా గ్రూపులు అభివృద్ధి దిశలో నడుస్తాయని తెలియజేశారు. అనంతరం వివిధ వస్తువుల బ్రాండింగ్, క్వాలిటీ కంట్రోల్ కోఆర్డినేటర్ గౌస్ మాట్లాడుతూ, గిరిజన మహిళలు తయారు చేసే వివిధ రకాల తినుబండారాలు ప్యాకింగ్, డిజైనింగ్ ప్రజలు ఆకర్షించే విధంగా తయారుచేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోనే కాక ఇండియా మొత్తం విస్తరించేలా ప్యాకింగ్ డిజైనింగ్ లో మహిళలకు మంచి సలహాలు సూచనలు అందించి వారి యూనిట్లను లాభాల బాటలో నడిపించేలా మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ధమ్మక్క జాయింట్ లయబిలిటీ గిరిజన మహిళా గ్రూప్ సభ్యులు కొత్తగా తయారు చేసిన మోహాసోప్ బ్యాంబోసోప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐ టి సి మేనేజర్ చంగల్ రావు, జేడీఎం హరికృష్ణ, ఎంఎస్ఎంఈ యూనిట్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే యూరియా కొరత

**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని, కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయవద్దని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహజంగానే ఆగష్టు నెలలో యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. యూరియా కొరత ఉందని, అడిగినంత కేంద్రం సరఫరా చేయలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కృత్రిమ కొరత సృష్టించడం వల్లనే యూరియా కొరత ఏర్పడిందన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లో 12.47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందని, 10.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను విక్రయించారని అన్నారు. 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభమైందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లా ఖమ్మంలో గత ఏడాది కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరగలేదని, యూరియా వాడకం మాత్రం 3 వేల టన్నులు అదనంగా విక్రయించారని వ్యవసాయాధికారులు చెబుతున్నారని అన్నారు. ఈ యూరియా ఎక్కడుందని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్‌లో ఉందా, లేక అవసరం ఉన్నా లేకపోయినా రైతులు కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా బ్లాక్ మార్కెట్, మాఫియా ఉంటుందన్నారు. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం నియంత్రించలేదన్నారు. రసాయనిక ధరలు పెరిగినా యూరియా బస్తాను రూ.266 రూపాయలకే కేంద్రం ఇస్తోందన్నారు. 2300 రూపాయల సబ్సిడీని కేంద్రం భరిస్తోందన్నారు. ఈ యూరియాను రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయలేక చేతులెత్తేసి కేంద్రంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ 11 ఏండ్లలో యూరియా కోసం రైతులు క్యూలో నిల్చున్న పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నచ్చిన జిల్లాలో, ప్రదేశంలో కేంద్రం చేసిన యూరియా సరఫరాపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అవసరానికంటే ఎక్కువగా యూరియాను విక్రయించారా లేదా అన్నది తుమ్మల సమాధానం చెప్పాలన్నారు. మార్క్‌ఫెడ్‌పై ప్రభుత్వానికి నియంత్రణ లేదన్నారు. ప్రయివేట్ వ్యాపారులను నియంత్రించలేకపోయారని విమర్శించారు. దీని వల్ల యూరియా కృత్రిక కొరత ఏర్పడిందన్నారు. దీనికి ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఏదో సాకు చూపుకుంటూ మోదీ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కేంద్రం ఎంత సరఫరా చేయాలో, ఎంత సరఫరా చేశారో, యూరియా అవసరం ఎంత ఉందో తదితర విషయాలపై రైతుల మధ్యలో చర్చించేందుకు బిజెపి కిసాన్ మోర్చా సిద్ధంగా ఉందన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించాలన్నారు. రామగుండం కర్మాగారాన్ని ఆరు వేల కోట్లతో పునరుద్ధరించారన్నారు. యూరియా ఎంత కావాలో ఈ ప్రభుత్వానికి తెలియదని విమర్శించారు. రైతుల విషయంలో బిజెపి ప్రభుత్వానికి ఎవ్వరూ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి పంటల బీమా పథకాన్ని నాడు కేసిఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డి అమలు చేయడం లేదన్నారు. రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందని, గోబెల్స్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా నాయకులు భూక్యా శ్యామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నియామకం

## అధ్యక్షుడిగా ధారావత్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ కృష్ణ..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పిఆర్టియు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. మండల అధ్యక్షులుగా ధారావత్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ కృష్ణను నియమించారు. నూతన కార్యవర్గ కమిటీ తో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పూనేం నరసయ్య, ప్రధాన కార్యదర్శి చింతా ప్రభాకర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ, సభ్యులు రాష్ట్ర అధ్యక్షుని, ప్రధాన కార్యదర్శిని నూతన కార్యవర్గం సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. నూతన కార్యవర్గాన్ని పిఆర్టియు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ పిఆర్టియు సభ్యుల సమస్యల కోసం పోరాడుతామని, మండలంలో పిఆర్టియు బలోపేతం కోసం పాటుపడతామన్నారు.

# సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి కూనంనేని ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా గడిచిన మూడేళ్లలో రంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మేడ్చల్, మహబూబాబాద్ జిల్లాలో అనేక భూపోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమిని పంపిణీ చేశారు. వామపక్షం నుంచి ఒకేఒక్క శాసనసభ్యుడిగా ఉన్న కూనంనేని అసెంబ్లీ సమావేశాల్లో అయన చేసిన ప్రసంగాలు, సమస్యల ప్రస్తావన కూనంనేనికి వివిధ వర్గాల నుంచి ప్రసంశలు అందుకుంటున్నారు. 2023లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలుపొందడంలో, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గెలిపించడంలో అయన కీలకపాత్ర పోషించారు. కూనంనేని రెండో సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
శనివారం 23, ఆగస్టు, 2025

# తెలంగాణ పనుల జాతర ప్రారంభం...

### కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలంలో తెలంగాణ పనులు జాతర శుక్రవారం ప్రారంభమైందని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తెలిపారు. తెలంగాణ పనుల జాతరలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండల వ్యాప్తంగా రూ 1 కోటి 14 లక్షల 50 వేల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఆ పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భూమి పూజ చేసి అధికారికంగా ప్రారంభించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణ, బాణావత్ బీముడు, కట్ట శివ, ఇనపనూరి జమలయ్య, యాదాల వెంకటేశ్వర్లు, భూక్యా చెన్నయ్య, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు సిసి రోడ్డు నిర్మించండి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ప్రధానోపాధ్యాయులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని ప్రధానోపాధ్యాయులు చల్లా భాస్కర్ కోరారు. శుక్రవారం మండల పర్యటనలో భాగంగా రాజాపురం విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను గ్రామస్తులు తో కలిసి ప్రధానోపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి పథకంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఆగిపోయిందని, వర్షం పడితే స్కూల్ లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, దుబ్బాకుల రాము, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో ఇన్సర్, ఇగ్నైట్ మోటివేషన్ కార్యక్రమం




**చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)-** విద్యార్థులకు స్ఫూర్తిదా యక జ్ఞానం అందించాలనే లక్ష్యంతో ఇన్సర్, ఇగ్నైట్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో హైదరాబాద్ నుండి వచ్చిన మోటివేషన్ స్పీకర్లతో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా స్ఫూర్తి కరమైన ప్రసంగాలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికలు ఉన్నత ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏటిడిఓ చంద్రమోహన్ మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, డిడి, ఎమ్మెల్యే ఆదినారాయణ ప్రత్యేక చొరవతో ఈ మోటివేషన్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని ముఖ్య ఉద్దేశం విద్యార్థులు పెద్ద కలలుకని వాటిని నెరవేర్చుకోవడానికి కృషి చేయాలని చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను అలవరచుకుంటే అవి జీవితాన్ని మార్చేస్తాయని పేర్కొన్నారు. మోటివేషన్ స్పీకర్ల కృషిని ప్రత్యేకంగా అభినందించిన ఆయన ఈ కార్యక్రమం జరిగేందుకు సహకారం అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కె. లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు



**బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)-** మండలంలోని సారపాకలో గల సిపిఎం కార్యాలయంలో స్వర్గీయ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు సిపిఎం మండల కమిటీ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు జోహార్లు అర్పించి మీ ఆశయాలను సాధిస్తాం సాధిస్తాం అని నినాదాలు చేశారు.పాపినేని సరోజన అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లా డుతూ సీతారాం ఏచూరి సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రతిఘటించిన మహా గొప్ప మేధావి అని తెలిపారు. భారతదేశంలో భారాలు ట్రంప్ ప్రకటించిన మోడీ స్పందించక పోవటం దారుణమన్నారు. దేశంలో దాడులు మహిళలు పైన గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని వాటిపైన చర్చ జరగటం లేదన్నారు.ఎన్నికల కమిషన్ కొత్తగా పౌరసత్వం అడుగుతున్నారని, ఓటు హక్కుకు సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. చట్టం రాజ్యాంగం విలువలకు విరుద్ధంగా ఎన్నికల కమిషనర్ పని చేస్తుందన్నారు. కార్మికుల శ్రమ శక్తిని దోచుకునే విధంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నాయకురాలు కౌవులూరి నాగమణి, మద్యబోయిన వెంకన్న, నర్సారావు, సర్వేశ్వరావు,శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న లేబర్ ఆఫీసు ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### సిఐటియు నాయకుల పిలుపు



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) -** పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల,షాపులలో పనిచేస్తున్న గుమస్తాల, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు,వివిధ రకాల షెడ్యూల్డ్ కార్మికుల కు కనీస వేతనాల సాధన కోసం ఈ నెల 25న స్థానిక లేబర్ ఆఫీసర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఇదే సమస్యపై ఈనెల29 న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా లను కూడా జయప్రదం చేయాలని వారు కోరారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఇల్లందు ఆటో, మ్యాజిక్ అడ్డా లపై, ఆర్టీసీ డిపోలో కాంట్రాక్ట్ కార్మికులకు సమస్యపై సర్వేలు కూడా నిర్వహించారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి సీఐ టీయూ నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ మాట్లా డుతూ ప్రభుత్వాలు కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని, వారికి న్యాయంగా రావలసిన వేతనాలు, సౌకర్యాలు కల్పించడం లో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని అందుకే షెడ్యూల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిటిటీయూ కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన శేఖర్,శివ, రమేశ్,రాజు, మల్లేష్,రమణ నాగరాజు, దుర్గా రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత

### వివరాలు వెల్లడించిన డీఎస్ పి .చంద్రభాను



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం, ఇల్లందు జాతీయ రహదారులోని టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా రోడ్డు వద్ద సీసీఎస్, టేకులపల్లి పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం భారీగా గంజాయి పట్టుకున్నారు. శుక్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డి.ఎస్.పి చంద్రబాను వివరాలను వెల్లడించారు. రూ 2కోట్ల12లక్షల 47వేల విలువగల, 424 కేజీల 950 గ్రాముల గంజాయిని లారీలో తరలిస్తుండగా గుర్తించి, పట్టుకున్నట్లు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రంలో గంజాయిని కొలుగోలు చేసి, ఒడిస్సా నుంచి భద్రాచలం, పాల్వంచ మీదుగాఇల్లందు రోడ్డు మార్గం నుండి రాజస్థాన్ తరలిస్తుండగా, గురువారం సిసిఎస్, టేకులపల్లి పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా,ఆర్ జె(06జిసి0833) నెంబర్ గల లారీక్యాబిన్ల, సీట్ల కింద, లోడ్ చేశారన్నారు. ఒడిస్సా నుండి రాజస్థాన్ తరలిస్తున్న వారిలో ప్రభులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్, దొరకగా, రాంబాబు, నారాయణ గుర్జర్ ,పరారీ లో ఉన్నట్లు తెలిపారు. వీరిని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ ఐ.ఎ. రాజేందర్, బోడ్ ఎస్ఐ. శ్రీకాంత్, సిసిఎస్ సిబ్బంది, సిఐ రమాకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. వీరిని ఇల్లందు డిఎస్ పి చంద్రబాను అభినందించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి





మొదటి పేజీ తరువాయి

హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ గారు సూచించారు.తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి

### జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఐటీడిఏ పిఓ రాహుల్



**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)** - రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు బంగారు పతకం కైవసం చేసుకొని జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో 15 సంవత్సరాల లోపు వాలీబాల్ క్రీడలలో బంగారు పతకం సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆగస్టు 19 తేదీన జరిగిన స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 15 ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకంతో పాటు విజేత నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన 9వ తరగతి విద్యార్థులు రిషివర్మ, వెంకన్నబాబు, జాతీయస్థాయిలో రాణిస్తే అంతర్జాతీయ స్థాయి క్రీడలు చైనాలో జరిగే ప్రపంచ వాలీబాల్ కప్ కు హాజరవుతారని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. ఈ జోష్‌తో ఈనెల 26, 27న పూణేలో జరిగే జాతీయ స్థాయి సెలెక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి, ప్రపంచ వాలీబాల్ కప్ పోటీలలో కూడా పాల్గొనే స్థాయికి ఎదగాలని అందుకు క్రీడా కోచులు, పీఈటీలు విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో సాధన చేయించాలని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో విద్యార్థులను ప్రతిభ కనబరచడానికి కృషి చేసిన పీడీ సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, వాలీబాల్ కోచ్ వాసులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు, వార్డెన్ వెంకటేశ్వర్లు, పీడీలు బాల సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, కోచ్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇల్లే ఉద్యానవనం







### పాల్వంచలో ఒకే ప్రాంగణంలో 600 రకాల మొక్కలు

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** - సంకల్పం ఉండాలి కానీ వయసుతో సంబంధం లేకుండా ఏదైనా చేయవచ్చని నిరూపిస్తున్నారు పాల్వంచ పట్టణం శ్రీనివాస కాలనీకి చెందిన 68 ఏళ్ల తోలేటి సుధాలక్ష్మి. చిన్నతనం నుంచి మొక్కలు పట్ల తనకున్న ఇష్టాన్ని వయస్సు మీరు తున్నా కాదనుకో లేక పోయారు. తన కుమారుడి ఇంటి ప్రాంగణంలో సుమారు 150 గజాల స్థలంలో 600 రకాల పూల మొక్కలు, కూరగాయల మొక్కలు, పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు పెంచుతూ విశేషానుభూతి పొందుతున్నారు. ఎండా కాలంలో మొక్కలకు ఎండ తగల కుండా ఓ జాలీని ఏర్పాటు చేసి దానిపైన గ్రీన్ మ్యాట్ వేసి సొంతంగా సేంద్రియ ఎరువులను తయారు చేసి మొక్కలను రక్షి స్తున్నారు. రోజులో ఎక్కువ సమయం మొక్కల్లోనే గడుపుతూ సంతృప్తి చెందుతున్నారు. అరుదైన పూల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్, బీట్రూట్ తో పాటు పలు రకాల పూలు మొక్కలు ఇక్కడ దర్శనమిస్తుంటాయి. స్థానిక శ్రీనివాసగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడుగా పనిచేస్తున్న తోలేటి నగేష్ కుమార్ శర్మ తనకు కావలసిన సామాగ్రి ని సమకూర్చడం తోపాటు కోడలి సహకారం ఉండడం వల్లే తాను ఈ మొక్కల ను పెంచుతున్నారని ఆమె తెలిపారు.

# పల్లెల అభివృద్ధి నే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం







### పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

### సీతారాంపురం గ్రామసభకు హాజరైన జిల్లా కలెక్టర్

**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)** - పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పనుల జాతరలో భాగంగా పినపాక మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేశ్. వి. పాటిల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతారాంపురం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామన్నారు. నియోజవర్గ అభివృద్ధి, పల్లెల్లో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులు, తాగునీరు, సాగునీటి వనరుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు, ఏపీవోలు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని గ్రామ సభల్లో గతేడాది చేపట్టిన జీపీ, అంగన్వాడీ భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సు, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు తదితర పనుల వివరాలతోపాటు ఆయా పనులు చేపట్టడం ద్వారా గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగ కూలీలను, మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# సీపీఐ రాష్ట్ర కమిటీలో భద్రాద్రి జిల్లా నుండి 13 మందికి చోటు







**కొత్తగూడెం ఆర్ సీ,సూర్య(మేజర్ న్యూస్)** - సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాది కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు ఎన్నికకాగా జిల్లా నుంచి ముగ్గురికి రాష్ట్ర కార్యవర్గం నుంచి మరోసారి చోటు దక్కింది. జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికకాగా మరో పదిమందికి రాష్ట్ర సమితీలో చోటు దక్కింది. జిల్లాకు చెందిన కె సారయ్య, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, వై ఉదయ్ భాస్కర్, ఎస్ డి సలీం, రావులపల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్ లు ఎన్నికకాగా సింగరేణి యూనియన్ నాయకుడు మిర్యాల రంగయ్యను రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

### పనులు జాతర గ్రామసభ నిర్వహించిన స్పెషలాఫీసర్ ముత్యాలరావు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** - మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్రంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలో గ్రామ సభలో నిర్వహించాలని ఆదేశించింది. దానిలో భాగంగా శుక్రవారం గొందిగూడెం గ్రామపంచాయతీలో కొన్ని జాతర కార్యక్రమంలో ఎంపీ ఓ స్పెషల్ ఆఫీసర్ ముత్యాలరావు పాల్గొని ప్రసంగించారు. 2025బి26 సంవత్సరంలో జరిగే ఉపాధిహామీ పనుల గురించి వివరించి ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీలో జరిగే ప్రతి రైతు వారి పనినీ ఉపాధి హామీ ద్వారా ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియజేసారు. పనులు జాతరలో భాగంగా పామాయిల్‌తోట సాగు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలోని గుమస్తాలను పుష్పగుచ్ఛము, శాలువతో సన్మానించారు. సభా అనంతరం ఇటీవల గొందిగూడెం గ్రామపంచాయతీలో బండ్ల రాంబాబు, రమణ మొదటి కుమార్తె బండ్ల భానుశ్రీ ఐఐటిలో సీటు సాధించినందుకు స్పెషల్ ఆఫీసర్, గ్రామస్తులుల చేత సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు స్కూల్ ప్రిన్సిపల్ శాంతన్ కుమార్, సర్వేశ్వరరావు టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** - అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండలంలోని బూర్గంపాడు, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృ ద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పించటమే ధ్యేయంగా తాను పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలా రెడ్డి , సిడిపిఓ రేవతి, కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ పిఎసి ఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు బర్ల నాగమణి. గారు. టౌన్ కాంగ్రెస్ మంద నాగరాజు. భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# యస్.బిఐటి అటానమస్ కళాశాలలో ఘనంగా ముగిసిన ఓరియంటేషన్ కార్యక్రమం













**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బిఐటి) అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సహస్ర అవధాని పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని " కృత్రిమ మేధా యుగములో ఇంజనీరింగ్ విద్య "అనే అంశంపై మాట్లాడారు. కృత్రిమ మేధను మీట ద్వార నియంత్రిచవచ్చు కాని మనిషి యొక్క మనసును నియంత్రిచడం క్లిష్టమైనదని తనకు తానుగ కూడా అదుపు చేయలేని స్థితిలో ఉంటుందని, మంచి అలవాట్ల అభ్యాసంతోనే అది సాధ్యమని, దుర్వ్యసనాల వల్ల నిజ జీవితంలో సంబంధాలు, ఆప్యాయతలు కోల్పోతామని, భావి పౌరులుగా వాటిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు .క్రృత్రిమ మేథను బానిసగా చేసుకొని జాగ్రత్తగా సమాచారా సాంకేతికతను పెంపొందించుకో వడానికి,విద్యాభివృద్ధికి మరియు సమాజభివృద్ధికి తోడ్పడాలని,క్రృత్రిమ మేథకు బానిసగా మారకూడదని, క్రృత్రిమ మేథ యుగంలో సర్వర్ సమస్య తలెత్తితే వ్యవస్థ అంతా స్తంభించి పోతుందని, మానవ మేధస్సు పూర్తిగా దానిపైన ఆధారపడ కూడదని తెలిపారు .తల్లిదండ్రులు కూడా పిల్లల ఆసక్తి ఆలోచనలకు అనుగుణంగా వారిని వివిధ రంగాలలో ప్రోత్సాహించాలని, ఏ మంత్రానికి ఉపయోగ పడని అక్షరము ఉండదని అదే విధంగా దేనికి పనికి రాని మనిషి కూడ ఉండడని తెలియజేశారు.సంపాదనే ధ్యేయ ంగా ఇంజనీరింగ్ విభాగలను ఎంచుకోకుండా తమ మేధస్సుకు మనసుకు అనుగుణమైన రంగాలను ఎంచుకో వడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని, కష్టపడకుండా సంపాదించాలనే చెడు ధోరణి కి యువత ఆకర్షితులు అవుతున్నారని తద్వారా కృత్రిమ మేధ యుగములో సైబర్ దోపిడీకి బలవుతున్నారని, సోషల్ మీడియా ద్వారా పావు వంతు ఉపకారం ఉంటే ముప్పావు వంతు అపకారం తలపెడుతుందని, ఈ ప్రస్తుత కృత్రిమ మేధ యుగం లో అవసరం మేరకు మాత్రమే మొబైల్ వాడకం ఉండాలని, మధ్యేమార్గం గా ఉంచుకొని నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రకృతి కి దగ్గరగా ఉండడం ద్వారా ప్రశాంతత ను పొంది వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గండాల కృష్ణ మాట్లాడుతూ, తమ కళాశాల ను ఎంచుకున్న తల్లితండ్రులకు, విద్యా ర్థులకు అభినం దనలు తెలియజెసారు. తమపై ఉంచిన నమ్మకా నిని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని, తదనుగుణంగ ప్రణాళిక లను సిద్ధం చేస్తామని తెలిపారు. విద్యార్థుల వృత్తి నైపున్యాలను పెంచడానికి ఇన్ఫోసిస్, విప్రో, ఐబియం, ఐ సిటి, టాస్క్ అకాడమీ మొదలగు వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా.జి. ధాత్రి తెలిపారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగ ర్హత పొందేవిధంగా తీర్చి దిద్దేల తమ వంతు కృషి చేస్తా మని తెలిపారు. కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రపంచ పోకడలకు అనుగణంగ విధ్యా ర్థులకు శిక్షణను అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.జి.రాజ్ కుమార్ తెలిపారు. జ్ఞానం తో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలి అని విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, హెచ్.ఒ. డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.






## అక్రమంగా తరలిస్తున్న గోవులు పట్టి వేత

### – గోవులను గోశాలకు తరలింపు

### –ఎస్సై పుష్పాల రామారావు, పవన్ కుమార్ వెల్లడి



**వైరా సూర్య మేజర్ న్యూస్ ః**
ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుం డగా హనుమాన్ జంక్షన్ నుంచి ఖమ్మం కు మినీ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న 8 గోవులను ఎస్సై లు పుష్పాల. రామారావు, పవన్ కుమార్. లు పట్టుకున్నారు వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న గోవులను స్వాధీనం చేసుకొని వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు చేసారు పట్టుకున్న గోవులను టేకులపల్లి గోశాలకు పోలీసులు తరలించారు ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గోవులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్థానికుల సమాచారం మేరకు గోవులు తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ ఘని. షేక్ పాషా, షేక్ హమీద్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర పనుల జాతర

### – పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ నేత మట్టా దయానంద్

### – నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పనులు జాతర కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర పనులు జాతర కార్యక్రమం లో భాగంగా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో నూతన సబ్



స్టేషన్ ట్రాన్స్ఫార్మర్ శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ, ఏఈ, అధికారులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందివెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, షేక్ కరీముల్లా, అలుగోజు చిన్న స్వామి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాద్, బుక్క కృష్ణవేణి, మిట్టపల్లి కిరణ్, గూడూరు మాధవరెడ్డి, గోగినేని రమేష్, వంగా దామోదర్, మేకతొట్టి కాంతయ్య, వెంకట్ రెడ్డి, కావిటి శ్రీను, దొంతు మాధవరావు, పోతురాజు కిషోర్, పిల్లి నవజీవన్, వంకాయలపాటి పవన్, పాకలపాటి సతీష్, మల్లెల రాజా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీని కదిలించటమే లక్ష్యం

### – సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 19 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజుల రామారం నిర్వహించడం జరిగింది. ఈ మహాసభల్లో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులందరికీ సత్తుపల్లి నుండి ప్రతినిధిగా ఎన్నికవ్వటం జరిగింది. మహా సభలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కున్నామనేని సాంబశివరావు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీ అజిత్ పాషా సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు పాల్గొన్నారు. ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీని ముందుకు పోవడానికి కావలసిన దిశా దశ చూపిస్తూ పోరాటాలకు నాయకత్వం వహించే విధంగా ఈ మహాసభలు నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా ఈ దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కులం మతం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తాడు మోడీని కదిలించటమే లక్ష్యంగా పనిచేయాలని మహాసభలో తీర్మానం చేయడం జరిగిందని మహాసభలో ఈ రాష్ట్రంలో పేదలు కార్మికులు దళితులు మైనార్టీలు గిరిజనలు రైతులు వ్యవసాయ కూలీలు యువకులు విద్యార్థులు మహిళల సమస్యలపై చర్చించి రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయటమే లక్ష్యంగా ఈ మహాసభ జరిగినట్లు తెలిపారు. ఈ మహాసభలకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి నిమ్మటూరు రామకృష్ణ ఏఐటియుసి జిల్లా నాయకులు షేక్ రంజాన్వి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు.

# నిందుతుడు అరెస్ట్ ..రిమాండ్‌కు తరలింపు...



**-కేసు వివరాలు వెల్లడించిన ఖమ్మం ఖానాపురం హవేలీ సబ్ ఇన్స్‌పెక్టర్..K.మధుబాబు.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం శ్రీ రామ్ నగర్ రోడ్ నెం.1 లో తూము అంజయ్య తండ్రి రామయ్య r/o రామకృష్టా పురం గ్రా, చింతకాని మండలం,ఖమ్మం అనే అతని పై కత్తి తో దాడి చేసిన విషయం. తేది:21-08-2025న ఉదయం 11:30 గంటల సమయంలో, శ్రీ రామ్ నగర్ రోడ్ నెం.1,నందు గల స్థలం విషయం లో ఖమ్మం జిల్లా శ్రీ రామ్ నగర్ రోడ్ నెం.9న ఖమ్మం కు చెందిన తన్నీర్ శ్రీను s/o భాగ్యం, మరి కొంత మంది తూము అంజయ్య తండ్రి రామయ్య r/o రామకృష్టా పురం గ్రా, చింతకాని మండలం,ఖమ్మం అనే అతని పై కత్తి తో దాడి చేయగా, తూము అంజయ్య కు రక్త గాయాలు అయ్యాయి.. ఈ రోజు ముద్దాయిని ఆరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పర్చి, రిమాండ్ కు తరలించనైనది ...నిందితుడు. తన్నీర్ శ్రీను s/o భాగ్యం, వయసు 57 సం//లు,వడ్డెర, బిజినెస్, నివాసం. శ్రీ రామ్ నగర్ ఖమ్మం.

# నిబంధనలు పాటిస్తూ గణేష్ నవ రాత్రులు జరుపుకోవాలి : సీఐ రాజు

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**




పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుప్రకోవాలని ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ రాజు నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు.మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. policeportal.tspolice.gov.in వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బస్ స్టాండ్ ఆవరణం పరిశుభ్రం

**- వియ్యం బంజర బస్టాండ్లో పారిశుద్ధ్య పనులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
విఎం బంజర్ ఆర్టిసి బస్టాండ్ ఆవంణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గత కొంతకాలంగా బస్ స్టాండ్ ఆవరణంలో ప్రయాణికులు బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్న డంతో దుర్వాసనతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. అట్టి విషయాన్ని గ్రహించిన ఆర్టీసీ అధికా రులు సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి ఆదేశాలతో బస్టాండ్ కంట్రోలర్ రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టారు. డోజర్ సహాయంతో బస్టాండ్ ఆవరణంలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. వర్షపు నీరు నిల్వ ప్రదేశాన్ని గుర్తించి మట్టితో పూడ్చి బస్టాండ్ అవరణంలో ఎలాంటి అపరిశుభ్ర వాతావరణం తావు లేకుండా పట్టిష్ట చర్యలు చేపట్టారు. బస్టాండు ఆవరణంలో ఇచ్చట మూత్రము పోయరాదు అనే బోర్డులను ఏర్పాటు చేసి ప్రయాణికులు బహిరంగ ముహూర్త విసర్జన నివారణ చర్యలు చేపట్టారు. కొంతకాలం ఆలస్యమైన అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణములో పారిశుద్ధ్య పనులు చేపట్టడంపై ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సంబరాలు

**-పెనుబల్లి చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు కొండ అంజిబాబు.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి గ్రామంలో పెనుబల్లి చిరంజీవి ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా అంజి బాబు ఆధ్వర్యంలో అభిమానుల కేరింతల మధ్య తమ అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన కేకుని కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెనుబల్లి చిరంజీవి అభిమానులు, చిన్నారులు డిజె పాటలతో డాన్స్ చేస్తూ టపాకాయలు పేల్చి కేరింతలతో సందడి చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కేకుని కత్తిరించి మిఠాయిలు పంపిణీ చేశారు. తమ అభిమాన హీరో చిరంజీవి రాబోయే చిత్రాలు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఅనేక స్వచ్ఛంద సేవలను కొనియాడారు. మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో చిరంజీవిగా జీవించి ప్రజలకు మరింత సేవలు అందించాలని నటుడు చిరంజీవి అభిమానులు ఆకాంక్షించారు.

# బోనకల్‌లో 'పనుల జాతర' గ్రామసభ

**- పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి కోలా రాజేశ్వరి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో గ్రామసభ నిర్వహణ, పంచాయతీరాజ్ శాఖ, ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, స్వచ్ఛభారత్, సీసీ రోడ్లు, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు పశువుల, కోళ్ల, గొర్రెల షెడ్లు , వ్యక్తిగత,కమ్యూనిటీ ఇంకుడు గుంతల పనులకు సంబంధించి పూర్తయిన పనులను ప్రారంభోత్సవాలు, మంజూరైన పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ద్వారా పనులజాతరను చేపట్టడం జరుగుతుందని వివరించారు. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన అంగన్వాడీ కార్యకర్త రమాదేవి, బోనకల్ ఆరోగ్య ఉపకేంద్రం ఏఎన్ఎం జి సరస్వతి, ఆశ కార్యకర్త మరీదు లీలా కుమారి, మల్టీపర్పస్ వర్కర్లు అంతోటి రమేష్, మంద నాగరాజు, ఎన్ఆర్ఈజీఎస్ కృష్ణవేణి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటపల్లి స్వామి, శంభు లింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల శ్రీనివాసరావు, బొబ్బిళ్ళ నరసింహారావు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాయబ్ తహశీల్దార్‌గా లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరణ...

**- సూర్య మేజర్ న్యూస్ కథనానికి స్పందన**

**- నేటి దినపత్రిక సూర్యకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ప్రజలు**






**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్ ):**
మండల కేంద్రంలోని తహశీల్ కార్యాలయంలో శుక్రువారం నూతన నాయబ్ తహశీల్దార్ గా అజ్మీరా లక్ష్మణ్ బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల నాయబ్ తహశీల్దార్ గా విధుల్లో చేరిన శర్మ కొద్ది రోజుల్లోనే డిప్యూ టేషన్ పై ఖమ్మం కలెక్టరేట్ కి వెళ్లారు. గత కొద్ది కాలంగా నాయబ్ తహశీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల మేజర్ న్యూస్ లో "నాయబ్ తహశీల్దార్ లేక ప్రజలు ఇక్కట్లు" అనే కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు ఆ పోస్ట్ ను భర్తీ ను చేశారు. నూతన నాయబ్ తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అజ్మీరా లక్ష్మణ్ మాటాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ప్రజాప్రతినిధులు, అధికారులకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. వార్త కథనం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల ఇబ్బందులను తొలగింపు నకు కృషి చేసిన సూర్య మేజర్ న్యూస్ కు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# పగడాల.నగేష్‌ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి....

**- మనోజ్ కుమార్ భౌతికకాయానికి నివాళి**





**కొణిజర్ల సూర్య ( మేజర్ న్యూస్)**
నగేష్ కుమారుడు మనోజు కుమార్ (25)మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి నగేష్ ను పరామర్శించారు .మండలంలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల.నగేష్ కి ఇద్దరు కుమారులు బీ టెక్ పూర్తి చేసారు. పెద్దకుమారుడు మనోజ్ కుమారుడు హైద్రాబాద్ లోని ఓ ప్రవేట్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటు గురువారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి గ్రామానికి చేరుకొని మనోజ్ కుమార్ భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.చేతికొచ్చిన కుమారుడు చనిపోవడంతో తల్లి దండ్రుల ఏడుపు ఆపటం ఎవరి తరం కాలేదు.నగేష్ ప్రవేట్ ఎలక్ట్రిషన్ పని చేస్టుకొని జీవిస్తారు ఆకుటుంబానికి అనుబంధానికి వున్న స్నేహితులు బందువు మిత్రులు గ్రామస్తులు,వేల జనాభా మధ్య ఉరీరు లో ఎటు చూసిన జనసమోహం మధ్య దాన సంస్కరణ కార్యక్రమానికి జరిగింది.వివిధ పార్టీ నాయకులు హాజరై కుటుంబాన్ని పరామర్శించి నగేష్ ని ఓదార్చిన వారిలో వడ్డే నారాయణరావు,తాళ్ళపల్లి కృష్ణ,కీలారు.మాధవరావు,పీవీ రావు,దొండపాటి రమేష్, కోలారు కిరణ్ ,సామినేని నరసయ్య,తాత సుధాకర్ రావు,పొట్లపల్లి జీడయ్య,శ్రీనివాసరావు,ఏసు,కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం మల్లేష్%శీ%,మాయార గంగయ్య, నర్రి మారయ్య,గూదే భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 23 ఆగష్టు 2025

# ఖమ్మంను తాకిన మార్వాడి వ్యతిరేక ఉద్యమం

-పట్టణంలో మొబైల్స్‌తో పాటు, ఎలక్ట్రికల్ షాప్స్, హార్డ్వేర్ షాప్స్ పెయింట్ షాప్స్ పలు దుకాణాలు స్వచ్ఛందంగా బంద్










**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పట్టణంలో జరుగుతున్న మర్వాడి వ్యతిరేఖ ఉద్యమం ఖమ్మంను కూడా తాకింది. తెలంగాణ రాష్ట్ర బంద్ కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వ్యాపారస్తులు జిల్లా కేంద్రంలోని అన్ని మొబైల్ దుకాణాలతో పాటు శానిటరీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్స్, హార్డ్వేర్ అసోసియేషన్, వస్త్ర దుకాణాలు, పెయింట్ అసోసియేషన్, అన్ని వ్యాపార సముదాయాల వారు స్వచ్ఛందంగా బంద్ చేసి నిరసనలో పాల్గొన్నారు. మార్వాడీలు నకిలీ వస్తువులను తీసుకువచ్చి ప్రజలను మోసం చేయడమే కాకుండా, నిరుద్యోగుల పొట్ట కొడుతున్నారని ఆరోపిస్తూ వందలాది మంది జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం ఏద్దులాపురం మున్సిపాలిటీ నుంచి ర్యాలీగా వ్యాపారస్తులు ఐక్యంగా ర్యాలీ చేస్తూ బంధు చేయించుకుంటూ షాపుల్ని బందు చేపించుకుంటూ ఐటి హబ్ కి చేరుకున్నారు.ర్యాలీకి అనుమతి లేదంటూ ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో స్థానిక వ్యాపారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. తెలంగాణ బచావో.. మార్వాడి హఠావో, మార్వాడి గో బ్యాక్ అంటూ, పోలీసులు సహకరించాలని, తమ పొట్టలు కొట్టవద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు నిరసనకారుల 20 మందిని అరెస్ట్ చేశారు.అనంతరం మీగతా వ్యాపారస్తులు సివిఆర్ ఫంక్షన్ హాల్ మమతా రోడ్లు మీటింగ్ పెట్టుకున్నారు. అరెస్టులతో గో బ్యాక్ మార్వాడి ఉద్యమాన్ని ఆపలేం ˇన్నారు. తెలంగాణలో బతకాలంటే తెలంగాణ ఉనికిని చాటుతూ మార్వా డీలు బతకాల్సిందేనన్నారు.

హోల్‌సేల్ వ్యాపారాలు చేసే మార్వాడీలకు తెలంగాణలో స్వాగతమిస్తామని, స్థానిక వ్యాపారస్తుల పొట్ట కొట్టడానికి వచ్చిన రిటైల్ వ్యాపారులను మాత్రం తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని మార్వాడీల అరాచకాలను నియంత్రిం చాలన్నారు. మార్వాడీల అరాచకాలను తట్టుకోలేక ఎంతో మంది చిరు వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మొబైల్ షాప్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్, వివిధ సంఘాల నాయకులు, ఎలక్ట్రిక్ షాపుల నిర్వాహకులు, హార్డ్వేర్ షాప్ నిర్వాహకులు, పెయింట్ షాప్ యాజమానులు పాల్గొన్నారు. నకిలీ వస్తువులు అరికట్టాలని వ్యాపార స్తులు కోరుతున్నారు. బయట ఊరు నుంచి వచ్చి ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్న మార్వాడి అరికట్టాలి వ్యాపారస్తులు కోరుతున్నారు.

# వైరాలో ముమ్మరంగా చవితి ఏర్పాట్లు

- కొనుగోలులో నిర్వాహకుల నిమగ్నం, -భారీగా పెరిగిన వినాయక ప్రతిమల ధరలు

-మట్టి విగ్రహాల వైపు మొగ్గు చూపుతున్న యువత

**వైరా సూర్య మేజర్ న్యూస్ ః**
వినాయక చవితి మరో ఐదు రోజులు మాత్రమే ఉన్నది ఈనెల 27 పండుగకు నిర్వాహకులు మండపాల నిర్మాణం తదితరఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు ఇదే సమయంలో గణేష్ విగ్రహాలను ముందస్తుగానే కొనుగోళ్లతో వైరాలో సందడి వాతావరణం కనిపిస్తోంది గత ఏడాది కంటే ప్రస్తుతం మార్కెట్లో విగ్రహాల ధరలు రెట్టింపు అయ్యాయి ముందుగానే విగ్రహాలను ఎంపిక చేసుకొని అడ్వాన్స్ చెల్లిస్తే కొంత ధరలు తగ్గుతాయి అన్న భావనలో చాలామంది కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు వైరా మండల కేంద్రంలోమధిర రోడ్డు తల్లాడ రోడ్డు శాంతినగర్ పలు ప్రాంతాల్లో కొన్ని నెలల క్రితం రాజస్థాన్ నుండి వచ్చిన కళాకారులు ఇక్కడే ఉండి వినాయకులను సిద్ధం చేశారు విగ్రహాల అమ్మకానికి సిద్ధంగా ఉండగా ఈసారి యువత మట్టి విగ్రహాల పైపు ఆసక్తి చూపుతున్నట్లు అమ్మకం దారులు చెబుతున్నారు కానీ మట్టితో చేసే భారీ విగ్రహాలు వినూత్న రీతిలో ఉన్నవి లేకపోవడంతో కొంత నిరాశ గురవుతున్నారు అని తెలిపారు వైరాలు విగ్రహాల అమ్మకానికి ఉన్నాయని రూ నాలుగు వేల నుంచి పదివేల వరకు ధరలు ఉన్నాయని తెలిపారు .మట్టి గణపతులు మేలు కానీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసిన లంభోదరుడు విగ్రహాలు ఆకర్షణమైన రంగులతో రూపుదిద్దుకుంటున్నాయి కానివి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతాయని నియంత్రణ మండలి పలు లయన్స్ క్లబ్ యువజన సంఘాలు పదేపదే చెబుతున్నారు మట్టి గణపతి మేలని వాటితో పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు కానీ ప్రజల్లో అంతగా మార్పు కనిపించడం లేదని అవగాహన లోపంతో నూటికి 70 శాతం పిఓపి విగ్రహాలే కొనుగోలు చేస్తున్నారు ఉదాహరణకు రెండేళ్ల



క్రితం ఉన్న ఐదు అడుగుల విగ్రహం ఈ ఏడాది రూ 8 నుంచి రూ 10 వేల వరకు పెరిగాయి రంగులు డెకరేషన్ వస్తువులు ధరలు పెరిగిన కారణంగా భారం పెరిగిందని తయారుదారి పేర్కొంటున్నారు ఈ ఏడాది విగ్రహాలు విక్రయాలు తగ్గాయని గత ఏడాది నవరాత్రి ప్రారంభానికి ముందే విక్రయాలు పూర్తయ్యాయని ఈ ఏడాది మిగులుతాయి అని అనిపిస్తుందని ఖర్చులు పెరగడంతో ధరలు పెంచవలసి వచ్చిందని అమ్మకందారులు తెలిపారు మట్టి విగ్రహాలను పూజించాలి అని స్వచ్ఛంద సంస్థ వైరా లయన్స్ క్లబ్ గత 19 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పూజించాలని మండపం నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తూ ఈ దిశగా గణేష్ నవరాత్రులు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ పాటుపడేందుకు మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేస్తున్నామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు మట్టి ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలని ప్రభుత్వ అధికారులు నియమ నిబంధన తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ ప్రవేశ గడువు ఆగస్టు 30 వరకు పెంపు

– మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్.శీలం.ఇందిర



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
బీ.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ కోర్సుల్లో చేరడానికి ప్రవేశ గడువును ఈ నెల 30వ తేది వరకు పెంచినట్లు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ డాక్టర్.శీలం.ఇందిర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్ , డిప్లమా, ఐటిఐ పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో మీసేవలో గాని,టీఎస్ ఆన్లైన్లో కానీ అప్లై చేసుకోవాలి ఆమె తెలియజేసారు. మరిన్ని వివరాల కోసం 9553359879,9666366833 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## దాతృత్వం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్



**కల్లూరు సూర్య న్యూస్**

**ఆగస్టు22 :**
మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన శుక్రవారం అదే గ్రామానికి ప్రముఖ పారిశ్రామికవేత్త బీర వల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపీపీ సభ్యులు బీరవల్లి రఘు గొల్ల మందల సొలోమాన్ దశ దిన కర్మకురూ 10000/ సహాయం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బాల నరసింహారావు కొంగల లేహం కటుకూరి వెంకటేశ్వర్లు బొక్కా వెంకటేశ్వర్లు బీరవల్లి కృష్ణ కొరకు పప్పు ప్రసాదు నల్లగట్ల ప్రకాశం నల్లగట్ల వెంకటేశ్వరరావు నల్లగట్ల కోటేశ్వరరావు నల్లగట్ల వేణు వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విధులు బహిష్కరించునున్న మిషన్ భగీరథ కార్మికులు

– వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**
మిషన్ భగీరథ కార్మికులకు గత 3 నెలలుగా మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు,12 నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఖమ్మం జిల్లా మిషన్ భగీరథ కార్మికులు అర్ధరాత్రి నుండి విధులను బహిష్కరించాలని నిర్ణయించారు.ఈనెల 12న జరిగిన సమావేశంలో 20వ తేదీ లోపు వేతనాలు చెల్లిస్తామని జిల్లా మిషన్ భగీరథ ఎస్.ఈ భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ,నేటి చర్చలలో వేతనాలపై ఎటువంటి హామీ ఇవ్వలేమని స్పష్టం చేశారు.అధికారుల,యాజమాన్యం,ఏజెన్సీ నిర్లక్ష్య ధోరణి కారణంగా జేఏసీ పిలుపుతో కార్మికులు అర్ధరాత్రి నుండి విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## నూతన పంచాయతీ భావన కార్యాలయాన్ని ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు 22)మండలంలోని గాదెపాడులో20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండలాధికారులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబనే ముఖ్యం

## -కోతులు సునకాలపై చర్యలు తీసుకుంటాం

## -పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు, -మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వరావుపేట మున్సిపాలిటీ కార్యాల యంలో మెప్మా రిసోర్స్ పర్సన్ సభ్యులతో, వీధి వ్యాపారులతో అశ్వరావుపేట మున్సిపాలిటీ కమిషనర్ బి.నాగరాజు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరిచి ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు నడిపించే బాధ్యత మన అందరిదని, ముఖ్యంగా మున్సిపాలిటీ మెప్మా సభ్యులందరి బాధ్యత అని పేర్కొన్నారు. దీనిలో భాగంగా వీధి వ్యాపారులను గుర్తించి గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒక్కో గ్రూపు సభ్యులకు రూ 10వేలు చొప్పున ఇచ్చి అప్పు లేని వ్యాపారం నిర్వహించుకొనుటకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. చిన్న మధ్య తరహా వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక రుణం కల్పించటం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడంలో సమిష్టితో కృషి చేయాలన్నారు. బహిరంగంగా చెత్తను పడవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందుకు ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్యమని ఆహారం విషయంలో కల్తీ చేస్తే అట్టి వ్యాపారులపై ఉక్కు పాదం మోపడం ఖాయమని, ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడితే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరి ంచారు. పశువులను రోడ్లపై విచ్చలవిడిగా వదిలివేయరాదని, పశువులను రాత్రి వేళలో వదిలివేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పశువులను రోడ్లపైవదిలివేస్తే చర్యలు తీసుకుంటామని, కోతుల,శునకాలు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మెప్మా టిఎంసి శాంత కుమార్, మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**– మధిర పట్టణ సి.ఐ దోమల రమేష్**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** నెల 27 దేశవ్యాప్తంగా వినాయక చవితి ప్రారంభం కానుంది. ఈ మేరకు నెల రోజుల నుంచే చిన్నా పెద్ద తేడా లేకుండా అంతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మధిర పట్టణంలో వినాయక చవితి పెద్ద ఎత్తున చేస్తారు. దీంతో అప్రమత్తం అయిన మధిర పోలీస్ శాఖ వారు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పట్టణములు ఏర్పాటు చేసే అన్ని వినాయక మండపాలను నిర్వాహలను పిలిచి పాటించాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. అలాగే విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.అలాగే మండపాలకు ఉపయోగించే విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ కట్టాలని, సొంతంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, నిపుణులతో మాత్రమే ఆ పని చేయించుకోవడం సురక్షితమని తెలిపారు. ఏర్పాటు చేసే మండపాలను వినాయక విగ్రహాల ఎత్తు కు తగ్గట్టుగా.. గాలి, వానను తట్టుకునేలా బలిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే భక్తుల రద్దీ అధికంగా ఉన్న మండపాల వద్ద ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తు లను గుర్తిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వినాయక మండపాల నిర్వహ కులకు ఆదేశించారు.జాతి, మత, కుల భావో ద్వేగాలను దెబ్బతీసే నినాదాలు, పాటలు, ప్రసంగాలు చేయరాదని, సఖ్యత, శాంతియుత వాతావరణంలో ఊరేగింపులు కొనసాగించాలని అన్నారు. మండప పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకొని, పండుగ అనంతరం చెత్తను సక్రమంగా తొలగించాలని సూచించారు. ప్రతీ మండపంలో పగలు, రాత్రి సమయాల్లో కనీసం ఇద్దరు వాలంటీర్లు విధులు నిర్వర్తించాలని, వారు భద్రత, ట్రాఫిక్, పరిశుభ్రత విషయాలను పర్యవేక్షించాలని చెప్పారు.

# విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** స్థానిక జే వి ఆర్ కాలేజీ లోని విద్యార్థిని, విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్ అందజేసినారు. సత్తుపల్లి మండలం, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో పనుల జాతర

**– లాంఛనంగా ప్రారంభించిన ఎంపీడీవో రమాదేవి**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పనుల జాతర-2 కార్యక్రమంలో భాగంగా మండలంలో ని 22 గ్రామపంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల ప్రారంభోత్సవాలు, కొత్త పనులకు శంకుస్థాపనలను చేపట్టారు.పనుల జాతర కార్యక్రమాన్ని రావినూతలలో ఎంపీడీవో ఆర్ రమాదేవి లాంఛనంగా ప్రారంభించారు. క్యాటిల్ షెడ్డను ఆమె ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. హార్టికల్చర్ (డ్రాగన్ ఫ్రూట్) వర్క్ చెక్కు పంపిణీ, మరో క్యాటిల్ షెడ్ కు శంకుస్థాపన గావించారు. పనుల జాతర 2 కార్యక్రమ గ్రామ సభలో దివ్యాంగులకు, వయోజనులకు, పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. మండలంలోని పలు గ్రామాల్లోని పనుల జాతర – 2 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొత్తికోయ గుంపులో వైద్య శిబిరం



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని గొత్తికోయ పెద్ద వెంకటాపురం గ్రామంలో ప్రభుత్వ వైద్యాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తదనంతరం జ్వర పీడితులకు టెస్టులు చేసి మందులు అందజేశారు. చిన్నపిల్లలకు జ్వరం జలుబు దగ్గు వంటి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేష్, ఏఎన్ఎం సుగుణ, ఆశ దేవకుమారి తదితారలు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ప్రథమ ప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత తిరుక్కోళ్లూరి వెంకటేశ్వర్లు (పట్వారి వెంకన్), హరిప్రియ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి పాలాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి నేటికీ ఏడాది గడుస్తుండడంతో పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోడూరు శ్యామ్, యాసారపు సురేష్, మానాల వెంకన్న, మానాల ప్రభాకర్, తిరుకొల్లూరి రాము, తిరుకొల్లూరి శేషు, గుండెబోయిన లక్ష్మీనారాయణ, బత్తిని సాయన్న, గడ్డం సాయి, పిల్లి కృష్ణ, మాచర్ల వంశీ, ఇల్లందుల అప్పారావు ,ఇల్లందుల నరసింహులు, మానాల శ్రవణ్, పూజారి ఎస్ సనత్,బొబ్బిలి నాగేష్, మానాల ఉపేందర్, యాసారపు రవీందర్, మాచర్ల రంజిత్, చెన్నా రాంబాబు,తాటిపల్లి సత్యం, వల్లోజి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**–సి యస్ సి కాంప్లెక్స్‌కి భూమి పూజ**



**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మణుగూరు తోగ్గూడెంలో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సి ఎస్ సి కాంప్లెక్స్ నిర్మాణానికి శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల జాతర ఉత్సవ ఉద్దేశం గతంలో పూర్తి అయినటువంటి పనులను ప్రారంభం చేసుకోవచ్చని, ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించే విధంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు. ఎంపీ ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సాబ్ జర దేఖోనా?

**-జీతాల కోసమేనా జాబులు**
**-కోళ్లు దొరికేనా?గోవిందుడు చిక్కేనా?, - నేటికీ లెక్క తేలని కోళ్లు**
**- వచ్చినవి 1000, - లెక్క చూపేది 488**
**-అధికారులకే ఆచూకీ తెలియనివి 512**
**-కోళ్లలోనూ కక్కుర్తి పడ్డ జిల్లా అధికారి ఎవరు?**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి వద్ద నుండే స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందే విధంగా పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.డ్వాక్రా సంఘాలలో ఉన్న ఔత్సాహిక మహిళలకు మదర్ యూనిట్ అనే పథకం ద్వారా పశు సంవర్ధక శాఖ అధికారులు అన్ని రకాల వ్యాక్సిన్లు వేసిన తర్వాత 45 రోజుల వయసు ఉన్న కోడి పిల్లలను 20 రోజుల మేతతో అందించారు. తల్లాడ మండలంలోని శ్రీ లక్ష్మీ మహిళా సమైక్య కార్యాలయం అందించిన వివరాల ప్రకారం మదర్ యూనిట్ ద్వారా గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో తల్లాడ మండలానికి 1000 పెరటి కోళ్లు వచ్చాయి. ఈ పెరటి కోళ్ల పెంపకంలో ఆసక్తి ఉన్నవారికి ఆయా గ్రామాల వివోఏ ల ద్వారా అందించాలి.కానీ నాటి అధికారులు అత్యుత్సాహమో లేక జిల్లా అధికారి అండతో కోళ్లలోను కక్కుర్తి పడ్డారో తెలియదు కానీ 11 నెలలు గడుస్తున్న నేటికీ 512 కోళ్ల ఆచూకీ మండల సమైక్య అధికారుల వద్దే లేదంటే అధికారులు పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.కోళ్ల లెక్క ఎక్కడ అని అధికారులను ప్రశ్నిస్తే వచ్చిన వెయ్యి కోళ్లలో 488 కోళ్లకు సంబంధించిన వివరాలు మాత్రమే అందించి మిగిలిన 512 కోళ్ల వివరాలు త్వరలోనే అందిస్తామంటూ సుమారు 11 నెలల నుంచి కాలం వెళ్లగొచ్చుకుంటూ వస్తున్నారు.నాటినుండి మండల సమైక్య కార్యాలయంలో ఇద్దరు ఏపిఎంలు,ఈతంగాన్ని ముందుండి నడిపిన సీ.సీ లు బదిలీపై వేరే మండలాలకు వెళ్లిన,నేటికీ కోళ్ల లెక్క తెలియకపోవటం చూస్తుంటే కోళ్ల విషయంలోనూ కాసుల కోసం కక్కుర్తి పడ్డారా అని మండల ప్రజలు చీదరించుకుంటున్నారు.11 నెలలు గడుస్తున్న



మాయమైన కోళ్ల విషయంలో పలు పత్రికల్లో కథనాలు వెలువడిన,సంబంధిత కార్యాలయ సిబ్బంది రాతపూర్వకంగా పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన జిల్లా అధికారి నేటికి కనీసం దృష్టి సారించక పోవటం వెనక అనేక అనుమానాలకు తావిస్తుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

జిల్లా కలెక్టర్ సారైనా దృష్టి సారించి మాయమైన కోళ్ల లెక్కను తేల్చి, కాసుల కోసం కక్కుర్తి పడి వాటాలేసుకున్న అధికారుల లెక్క తేల్చడమే కాకుండా వెలుగు కార్యాలయం పై వస్తున్న ఆరోపణలపై దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

## - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**సూర్య ప్రతినిధి, ఖమ్మం**

శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు,.పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆతరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు. గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ లో ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి. గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు, నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలి. వర్షంకాలాన్ని దృష్టి పెట్టుకొని ప్రతీ మండపాన్ని రేయిన్ ప్రూఫ్ టెంట్ తో పాటు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి...గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. పశువులు, కోతులు, కుక్కలు గణేష్ మండపాలలోకి రాకుండా నిర్వాహాలు బాధ్యతలు తీసుకోవాలి..గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి..సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగి ంచాలి. .మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. . గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. .గణేష్ మండపాలకు వచ్చే భక్తుల



సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.. గణేష్ మండపాల వద్ద వెలిగించే దీపాల విషయంలో తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్, తదితర కారణాల వల్ల ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల ఇసుక మరియు నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. . గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. .విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్100 కి సమాచారం అందించాలి.మున్సిపల్, పోలీస్ శాఖ నిర్దేశించిన ప్రాంతాలలో విగ్రహాలు నిమజ్జనం చేయాలి.

# ప్రపంచానికే ఆదర్శంగా అద్భుత నిర్మాణం

**-తెలంగాణ ఖ్యాతిని పెంచేలా యూనివర్సిటీ నిర్మాణం**
**-మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటి దేశానికి తలమానికంగా నిలవాలి**
**-అత్యాధునిక సౌకర్యాలతో 300 ఎకరాలలో నిర్మాణం**
**-అన్ని మౌళికసదుపాయాలతో యూనివర్సిటీ ప్లాన్**
**-త్వరలోనే సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక**
**-అధికారులతో వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రపంచానికే మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని (కొత్తగూడెం)ఆదర్శంగా నిర్మించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ప్రముఖ ఆర్కిటెక్ ఉష రూపొందించిన కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్ ను వైస్ ఛాన్స్ లర్ శ్రీమతి యోగితారాణా ఇతర అధికారులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ తలమానికంగా నిలిచేలా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో, అన్ని మౌళిక సదుపాయాలతో యూనివర్సిటీ నిర్మించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పకడ్బందీగా ప్లాన్ ను రూపొందించాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, లెక్చరర్లు అసౌకర్యం లేకుండా విశాలమైన తరగతి గదులు, హాస్టల్లు, గ్రంథాలయాలను నిర్మించాలన్నారు. ఆర్కిటెక్ తయారు చేసిన డిజైన్లను ముఖ్యమంత్రికి త్వరలోనే చూపించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా డిజైన్లను ఆమోదం తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవ వేడుక నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. మీదుగాఈ విషయమై భద్రాద్రి కొత్తగూడం కలెక్టర్ తో మాస్టర్ ప్లాన్ గురించి మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భవనాలలోనే తాత్కలికంగా తరగతులు నిర్వహించాలని, హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాలలో యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అని.. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, దేశానికే తలమానికంగా ఆకర్షనీయమైన డిజైన్లతో దీనిని నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ 300 ఎకరాల విశాల ప్రాంతంలో రూపుదిద్దుకోని, అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా వేలాది మంది యువ శాస్త్రవేత్తల దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణంతో



వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు.

**మంత్రి తుమ్మల ప్రత్యేక కృషి...**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు. ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు చాటేలా మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి విశ్వవిద్యాలయంగా మార్చడంలో, బిల్లు ఆమోదించడంలో తుమ్మల చూపిన చొరవ మరువలేనిది. ఖమ్మం జిల్లా ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పేలా విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల అలుపెరుగని పోరు చేస్తున్నారు.

# నూతన గృహంలో ప్రత్యేక ప్రార్థనలతో దర్వాజ ఎత్తిన కుటుంబ సభ్యులు

-ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలి

- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్రా నాగ ప్రసాద్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం గృహాలను,పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్రా నాగ ప్రసాదు కోరేరు.మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో రాయబారపు సంజీవరావు నూతనంగా నిర్మిస్తున్న గృహంలో దర్వాజా నిలబెట్టే సందర్భంగా కుటుంబ,సంఘ సభ్యుల మధ్య ప్రత్యేక ప్రార్థన చేసి దర్వాజా నిలబెట్టించిన పాస్టర్ డేవిడ్ రాజ్,సంఘ పెద్ద కాలెపంగు బాబురావు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముంద్రా నాగ ప్రసాద్ మాట్లాడుతూ...ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో పేదవాళ్ళ కళ నెరవేరిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అన్నారు. ఇందిరమ్మ



ఇండ్లు నిర్మిస్తున్న ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తిచేసి గృహప్రవేశాలను చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ,కుటుంబ సభ్యులు,కూతురు అల్లుడు,కుమారులు కోడండ్లు, మనవళ్ళు,మనవరాళ్ళు,పరలోకపు గవిని ప్రార్థన మందిరం సంఘ సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎంఆర్ఐలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

-ఖమ్మం ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఈ.ఎం.ఆర్.ఐ.హైదరాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసెస్ ఫౌండేషన్ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (108 ఈఎంటీ) 102 (అమ్మఒడి) కెప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తి గల పురుషుల అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈఎంటీ కి బీఎస్సీ లైఫ్ సైన్స్,బీఎస్సీ నర్సింగ్,జీఎన్ఎం,బీఎస్సీ, ఎంఎల్టీ,బీఫార్మసీ ఉండాలని అన్నారు. డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి,5.4 ఎత్తు అంగుళాలు.22 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు ఉండాలన్నారు.లైసెన్స్ 3 సంవత్సరాలు అనుభవం... ఎల్వంఈ బ్యాడ్ కలిగి ఉండాలని అన్నారు. వీరికి ఈనెల 25న హైదరాబాదులో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 9010251025,915491 8117,9989458588 నెంబర్లను సంప్రదించగలరని కోరారు.

# రఘునాథపాలెం పాస్టర్లకు నవజీవన్ సాక్షి ఫౌండేషన్ అధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లు పంపిణి




రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం : నవజీవన్ సాక్షి ఫౌండేషన్ అధ్వర్యంలో రఘునాథపాలెంలో పవిత్ర హృదయం చర్చిలో నవ జీవన్ సాక్షి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జ్యోత్స్న లాల్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాదర్ మాథ్యూ చేతుల మీదుగా మండలంలోని ప్రతి చర్చి కి సీలింగ్ ఫ్యాన్ లను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా డొనేట్ చేసిన సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న లాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ సేవా దృక్పదంతో 2012 లో స్థాపించబడ్డ ఈ సంస్థ ద్వార రక్తదాన శిబిరాలు , దుప్పట్ల పంపిణీని , ఆసుపత్రిలో ఆహార పొట్లాలు పంపిణీ , ఆపదలో ఉన్న కుటుంబాలకు నిత్యావసరాల పంపిణి , మెడికల్ క్యాంప్లు లాంటి కార్యక్రమాలు చేస్తు ముందుకు వెళ్తున్నారు . ఆపదలో ఉన్నవారికోసం అందుబాటులో ఉండటమే లక్ష్యంగా పెట్టుకొని సమయానుసారంగా తన ధృఢ సంకల్పాన్ని నిర్వర్తిస్తు ముందుకూ సాగుతున్నారు . ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగటానికి సహకరించిన ఫాదర్ అరుల్ , డానియల్ , శామ్యూల్ లకి అలాగే వచ్చిన పాస్టర్లు అందరికి నవ జీవన్ సాక్షి ఫౌండేషన్ తరవున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు . ఈ సంస్థ ద్వారా ముందు ముందు ఇంకా మరెన్నో సేవా కార్యక్రమలు దేవుని కృపతో చేపడతామని పేర్కొన్నారు . ప్రభు దీవెనలు ఆశీర్వాదాలు ఎల్లవేళల్లో మీకు ఉంటాయని దినం దినం అభివృద్ధి చెందుతూ నిరుపేద ప్రజలకు సేవలందిస్తూ హక్కున చేర్చుకోవాలని ఫాదర్ లు సూచించారు .




# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు తో ముచ్చటించిన మీడియా మిత్రులు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం పరిసర ప్రాంతంలో గల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ఆయనతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ తిరుమలాయపాలెం మీడియా ప్రతినిధులు పలు విషయాలు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడు తూ తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న కొన్ని అనుభవాలను క్లుణ్ణంగా వివరించారు. పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి, ప్రభుత్వ పనితీరు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, శాసనసభ ఎన్నికల సమయంలో జరిగిన పలు ఆసక్తికర విషయాలు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా శాయశక్తుల కృషి చేశానని తెలిపారు. నాకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి దఫాలోనే నాకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇచ్చి నన్ను గౌరవించారని వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. నేను జీవితకాలం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ వచ్చే సెప్టెంబర్ లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. మీడియా మిత్రులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే బాధ్యతను ముమ్మరంగా చేపట్టాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే దృఢ సంకల్పంతో ఉన్నదని తెలియజేశారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాం గులు, వితంతువులు, వృద్ధాప్య పెన్షన్లు పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు, గిడ్డంగుల విస్తరణం ఇలా అనేక ప్రజాసంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేను ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటానని ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నా వంతు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చివరిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు: పసలాది సత్యనారాయణ, పప్పుల శ్రీనివాసరావు , పోలేపొంగు నాగరాజు, ఉబ్బని సుందర్రావు, గుజ్జ రామకృష్ణ, గోవింద సురేష్, గాదరి బాబు, మేకల నాగరాజు,కూరపాటి విజయ్, గోవింద వెంకట్, కామళ్ల వీరయ్య, ఏ నాగరాజు, రామబ్రహ్మం, కూరపాటి ఉపేందర్, గాదరి వెంకన్న పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు:- తుమ్మల యుగంధర్





సూర్య ప్రతినిధి ఖమ్మం

మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తుమ్మల యుగంధర్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాజీ కౌన్సిలర్ దొడ్డా అశోక్ , ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ నాయకులు యుగంధర్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లోని 7వ డివిజన్ %ధ% 22వ డివిజన్ కి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతు నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు లేని డివిజన్%ధ%గ్రామం ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తుంపాల కృష్ణమోహన్, పర్వత శ్రీను, రమేష్, ఝాన్సీ , లక్ష్మీ నారాయణ, చింతల ఉపేందర్, ఫరీద్ ఖాదర్, గొడుగు రమాదేవి, సాయి , కోటయ్య రాజు, మండల పుల్లయ్య, నరేష్, పొదిల బిక్షం, రామారావు తదితరులు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తాం

**-గత బిఆర్ఎస్ తప్పిదాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నది**
**- ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య**
**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వెల్లడించారు. శుక్రవారం మండలంలోని జగన్నాథ తండా గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో మూడు లక్షల వ్యయంతో నిర్మించిన కోళ్ల ఫారం షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ పాలకులు తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని తెలిపారు. లోటు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, రైతుల రుణాల మాఫీ, ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పేదలు వైద్యం చేయించుకుంటే వారికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించి ఆదుకుంటున్నామని చెప్పారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కష్టాలను తీరుస్తుందని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అలాంటి ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బావ్ సింగ్,గబ్రు నాయక్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు



పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, పత్తే అహ్మద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, ఆర్ గోపిరెడ్డి, ఇప్ప శ్రీనివాస్, తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్ ఎస్సై సాయికుమార్ వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇదేం దొంగతనం రా బాబు.. పంట చేనుకి అమర్చిన ఇనుప గేట్ ఎత్తుకెళ్లారు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఇటీవలి కాలంలో దోపిడీలు, దొంగతనాలు పెరిగిపోయాయి.. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్న, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నప్పటికీ కూడా నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. పగలు, రాత్రి అనే తేడాలేకుండా చోరీలకు పాల్పడుతున్నారు. నడి రోడ్డు మీదనే దొంగతనాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. వాళ్లను అడ్డగిస్తే చంపడానికి కూడా వెనుకాడటం లేదు. ఇక ఎప్పటికప్పుడు వాళ్ల దొంగతనం చేసే రూట్ కూడా మారుస్తున్నారు. కొత్త కొత్త వస్తువులను దొంగతనం చేస్తూ ట్రెండ్ ఫాలో అవుతున్నారు. ఇలా దొంగలు కూడా చిత్ర విచిత్రంగా దొంగతనాలు చేస్తూ పోలీసులను సైతం ఆశ్చర్య పడేలా చేస్తున్నారు. కానీ వాళ్ళు ఎలా దొంగతనం చేసినా పోలీస్ మాత్రం పట్టుకుంటున్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ శివారులో గల మహమ్మద్. ముజీబ్ అహ్మద్ కు చెందిన వ్యవసాయ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇనుప గేటు పెట్టించి కౌలుకు ఇవ్వడం జరిగింది. అట్టి గేటును కట్టర్లతో కట్ చేసి, వాటితో పాటు పారలు, గడ్డపారలను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని ది. 06-08-2025 న పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు ధమ్మాయిగూడెం నుండి తిరుమలాయపాలెం మధ్యలో నేషనల్ హైవే రోడ్డుపై గుర్తులను సూచించే సైన్ బోర్డులను గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని మరో ఫిర్యాదు రాగా, అట్టి రెండు ఫిర్యాదులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం




జరిగింది. అట్టి కేసు దర్యాప్తులో భాగంగా ఈరోజు తిరుమలాయపాలెం సంత రోడ్డులో ఎస్సై కూచిపూడి జగదీష్ మరియు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేయుచుండగా అనుమానస్పదంగా వెళ్తున్న ట్రాలీ వ్యాన్ ను ఆపి చెక్ చేయగా వ్యాన్ లో ఇనుప గేటు, గడ్డపారలు, పారలు మరియు సైన్ బోర్డులను గుర్తించి వారిని విచారించగా, వారు నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. వారి వివరాలు:-A1) ధనాగుల కోటేశ్వరరావు, A2) ధనాగుల రేణుక, A3) దుంప సుజాత... ఈ ముగ్గురు ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్డున వికలాంగుల కాలనీ కి చెందినవారు. వాళు దొంగిలించిన వాటిని రికవరీ చేసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడమైనది.

# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి**
**-ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**
**-పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్ధిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి...

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
## -పీఎం శ్రీ పాఠశాలలపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం., పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తి , శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది . ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా సాంప్రదాయంతో ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిగింది . ఈ సందర్భంగా విభాగ అధ్యక్షులు శ్రీ దేవాకి వాసుదేవరావు ప్రసంగిస్తూ ప్రతి తల్లి తన కుటుంబానికి గురువుగా మారి మంచి విలువలను నాటి సమాజాన్ని సుసంస్కృతంగా తీర్చిదిద్దాలని సూచించారు . పూజా కార్యక్రమాన్ని సంపూర్ణ సంప్రదాయ పద్ధతిలో పూజారి శ్రీ శ్రిధర శర్మ నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఇలాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులు మరియు సమాజంలో దేశభక్తి , భారతీయ సంస్కృతిని పెంపొందిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ రావ ఎకృష్ణ విద్యాలయం అని అన్నారు . అనంతరం విభాగ కార్యదర్శి శ్రీ కరవది వెంకట శ్రీనివాసరావు , పాఠశాల అధ్యక్షురాలు శ్రీమతి దేవాకి రూపావతి హాజరై వ్రతంలో పాల్గొన్న స్త్రీమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు . భక్తి , ఆధ్యాత్మికత , సాంప్రదాయ సౌరభాలతో కూడిన ఈ వ్రత మహోత్సవంలో సమృద్ధి , శాంతి , సౌభాగ్యం కోసం స్త్రీమూర్తుల సమూహ ప్రార్థనలు ప్రతిధ్వనించాయి . అలాగే శ్రీమతి కొంపెర్ల సురేఖ , శ్రీమతి కరి స్వర్ణలత , శ్రీ యాచా రామకృష్ణరావు కూడా కార్యక్రమానికి విచ్చేశారు . 130 మందికి పైగా మాతృమూర్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని విజయవంతం చేశారు .

## పనులు యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలి

### -ఎన్ఆర్ఆజీఎస్ జాయింట్ కమీషనర్ కృష్ణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని ఎన్ఆర్ఆఈజీఎస్ జాయింట్ కమీషనర్ కె.కృష్ణ సూచించారు. మండలం లోని మోటాపురం గ్రామంలో శుక్రవాంర ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు.ఉపాధి నిధులతో నిర్మించిన పనులను ప్రారంభిం చారు. కొత్తగా మంజూరైన వారికి అనుమతి పత్రాలను అందించారు.ఈజీఎస్ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల సంఖ్య,వంద రోజులు పని పూర్తి చేసిన కూలీలు ఎంత మంది,వారికి చెల్లింపులు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో ప్రతీ పల్లె రహదారుల ను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.పనుల విషయంలో క్వాలీటీలో ఎలాంటి తేడాలు జరగవద్దని సూచించారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొత్తగా మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనులపై అధికారుల పరివేక్షణ నిరంతరం ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఏపీడి శ్రీదేవి, ఎంపీడీవో ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ,ఈజీఎస్ ఏపీఓ.ఆర్.సునీత,ఈసీ శేషగిరిరావు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల సమస్యలు పట్టని ప్రభుత్వం

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు 22)వ్యవసాయకూలీ సమస్యలు పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం కారేపల్లిలో మండల అధ్యక్షులు యనమగండ్ల రవి అధ్యక్షన జరిగిన సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12 వేలు, మహిళలకు నెలకు రూ.2500 హామీలే తప్ప అమలుపై ప్రభుత్వం నోరెత్తటం లేదన్నారు. పేదలను ఆశలపల్లకి ఎక్కించిన కాంగ్రెస్ అవసరం తీరిన తర్వాత తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన దృష్ట్యా కనీస వేతనం పెంచాలన్నారు. కూలీల రేట్లపై వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈనెల 24న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల మహాసభ ను భాగం



రామనర్సయ్య భవన్ నిర్వహిస్తున్నట్లు దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు పాసిన్నినాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, కే.ఉమావతి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్‌ల పంపిణి

### -ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు22)వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సిఫార్స్‌తో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్‌లను గురు వారం కాంగ్రెస్ నాయకులు పంపిణి చేశారు.సింగరేణిలో జరిగిన కార్య్ర కమంలో లబ్ధిదారులకు చెక్‌లను అందజేశారు.ఈసందర్బంగా కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ మాట్లాడుతూ.. పేదల కు ఏ ఆపదవచ్చినా నేనున్నాంటూ ఎమ్మెల్యే అభయ హస్తం అందిస్తున ్నారన్నారు. అనంతరం సింగరేణి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించ ారు. ఈకార్యక్రమంలో సొసైటీ డ్కెరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,కాంగ్రెస్ టౌన్



అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు తాజుద్దీన్,నాయకులు తురక రవి,ఎండీ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు

## దేశంలో యూరియా కొరతకు ప్రధాని మోదీ బాద్యత వహించాలి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రధాని మోదీ అనాలోచిత నిర్ణయం వల్ల దేశం లో యూరియా కొరత ఏర్పడింది.వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రైతులు అవసరానికి మించి యూరియా వాడుతున్నారని చెబుతూ,దేశంలో యూరియా వాడకం పట్ల రైతులకు ఎలాంటి అవగాహన కల్పించకుండ యూరియా వాడకాన్ని సగానికి సగం తగ్గించాలని కోరుతూ ప్రధాని మోదీ కేవలం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి రాష్ట్రాలకు కేటాయించిన కేటాయింపు లలో 30 శాతం తగ్గించి సరఫరా చేయడం వలన ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళన కు గురవుతున్నారు.రాష్ట్రం లో రైతుల ఆందోళన ను దృష్టిలో పెట్టుకొని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఎప్పటి కపుడు సమీక్షలు నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ రైతులకు అండగా నిలబడడం హర్షణీయం. మన రాష్ట్రంలో ఋతుపవనాలు ముందుగా రావడం వల్ల రైతులు సాగు కూడా ముందుగానే ప్రారంభించడం జరిగింది. ఈ నెలలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో యూరియా వినియోగం కూడా అధికం ఉంటుంది. యూరియా కొరత ను బూచి గా చూపించి మీ రాజకీయ ప్రయోజనాలకు మా రైతులను వాడుకొనే ప్రయత్నం చేస్తు రైతులను మరింత ఆందోళనకు గురిచేయవద్దని కోరుతున్నాను. కేంద్రం పై ఒత్తిడి తెచ్చి మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా ను రప్పించేందుకు ఢిల్లీ లో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు మద్దతు తెలిపి 3 రోజుల క్రితం ఢిల్లీ లో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి జేపీ నడ్డా ఇచ్చిన హామీ మేరకు 62 వేల టన్నుల యూరియా ను రాష్ట్రానికి సరఫరా చేయించెందుకు కృషి చేయాలని డిమాండ్ చేస్తూన్నాను.అలాగే రైతులు వాడే రసాయనిక ఎరువుల లో కేంద్ర ప్రభుత్వం యూరియా ఒక్క దానికే అధిక సబ్సిడీ ఇస్తున్నందున మార్కెట్ లో తక్కువ ధరకు దొరుకుతున్న యూరియా ను కొంత మంది రైతులు అవగాహన లేక ఎకరాకు రెండు బస్తాలు వాడవలసిన నత్రజని ఎరువును నాలుగు ఐదు బస్తాలు వేస్తున్నారు యూరియా మోతాదు కు మించి వాడడంవలన చీడ పీడలు పెరిగి పెస్టిసైడ్స్ వాడాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది దీని వలన నేల నీరు పర్యావరణం దెబ్బతింటుంది.దీని పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అధికారులు దృష్టి సారించి, అందరి రైతుల పొలాలలో భూసార పరీక్షలు నిర్వహించి ద్రవపదార్థ నానో యూరియా తో పాటు సేంద్రియ ఎరువులు వాడే విధంగా రైతులకు సిఫార్స్ చేయాలని కొరుతున్నాను.

నల్లమల వెంకటేశ్వర రావు సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) జాతీయ కార్యవర్గ సభ్యుడు మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రి- హార్టికల్చర్ సొసైటీ ప్రధాన సలహాదారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
శుక్రవారం పద్మ విభూషణ్ , పద్మ భూషణ్ డా . మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం తరపున ఖమ్మం నగరం లో ఉన్నటు వంటి మున్నూరు కాపు భవన్ నందు ఘనంగా జరిగినవి . ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర , జిల్లా , నగర నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .



# గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న కళ్లెం సుధీర్ రెడ్డి

### విద్యకు పేదరికం అడ్డుకాదు

### కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు ఉంటున్న సుధీర్ రెడ్డి




**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన కళ్లెం సాయి సుధీర్ రెడ్డి ఉస్మానియా యూనివర్శిటీ వాణిజ్య శాస్త్రంలో పీహెచ్.డి పట్టా పొందాడు. ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందాడు. ఉస్మానియా యూనివర్శిటీ వాణిజ్య శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో పీహెచ్.డి పూర్తి చేశాడు. కృషి పట్టుదల ఉంటే మంచి సాధించేది లేనిది ఏమీ లేదు అంటూ సుధీర్ రెడ్డి నిరూపించాడు. సరస్వతి పుత్రులకు పేదరికం అడ్డు కాదని, మా తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోయినప్పటికీ, ఆయన జన్మించింది పల్లె ప్రాంతంలో అయినా, మనిషి జీవితంలో ఏదో ఒకటి సాధించాలని దృఢ సంకల్పంతో, వాణిజరంగంలో ఆయన డాక్టర్ పట్టాను సంపాదించాడు. ప్రతి ఒక్కరూ విద్య పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఏదో ఒక సంకల్పం పెట్టుకుని భవిష్యత్ తరాలకు ప్రతి విద్యావంతుడు ఉపయోగపడేలా సుధీర్ రెడ్డి లాంటి వాళ్ళని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన డాక్టర్ పట్టాను పొందటాన్ని కళ్లెం మంజుల ఇంద్రారెడ్డి దంపతుల కుమారుడైన కళ్లెం సాయి సుధీర్ రెడ్డికి బంధువులు, మిత్రులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రక్తం నమూనాల సేకరణ



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని పోకల గూడెం సబ్ సెంటర్, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో యాంటీ లార్వల్, ప్రతి ఇంటిని సందర్శించి జ్వరం కేసులు, రక్తం నమూనాలు సేకరించడం, యాంటీ లార్వల్ డీ వాటరింగ్ చేయడం జరిగింది. అనంతరం పోకల గూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో దోమల వల్ల వచ్చే జ్వరాల గురించి, దోమ జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా చంద్రుగొండ సిహెచ్ఓ హరి కృష్ణ తెలియజేశారు, హెల్త్ సూపర్వైజర్ పూర్ణరావు హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఆటో స్టాండ్ వద్ద మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మెగాస్టార్ కు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వయంకృషితో సినీ రంగంలో ఎన్నో విజయాలను అందుకొని, అద్భుతమైన పాత్రలు పోషించిన వెండితెర ఆణిముత్యం అని, తరాలు మారిన చెక్కుచెదరని పేక్షక అభిమానం మెగాస్టార్ సొంతమని, మానవత్వానికి నిదర్శనం ఐ బ్యాంక్, బ్లడ్ బ్యాంక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ అభిమానులు కొండేటి చెన్నారావు, ధారావత్ శంకర్, ముత్యాల రామారావు, అమరాబాద్ వీరస్వామి, పూడూరి సైదులు, రుంజా శ్రీను, లాకావత్ కృష్ణ, వంట మేస్త్రి నరసింహారావు, మహేష్, మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు





ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం క్రీడా ప్రాంగణంలో మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. మొదటి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకొని క్రీడలను అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. ఈ క్రమం లోనే బిఆర్యస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయ తీలను అన్ని విధాల అభివృద్ధి జరిగాయని గుర్తు చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడలలో గెలుపు వాటములు సహజమని అన్నారు. గెలిచినా ఓడిన స్నేహ పూర్వకంగా క్రీడాకారులు కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు అనంతరం ఫోటోగ్రాఫర్స్ ఏర్పాటుచేసిన కొబ్బరి మొక్కలను క్రీడా ప్రాంగణంలో ఆయన నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో పాటు బిఆర్ఎస్ నాయకులు ధారా యుగంధర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, నియోజకవర్గ నాయకులు జలగం వాసు బాబు, రావుల శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, ధారా రాము, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉద్దీపకం వర్క్ బుక్-2

### ఈనెల 28, 29, 30 తేదీలలో ఏటీడీవో డివిజన్ల వారీగా టిఎల్ఎం మేళ

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్





**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్) –** గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి, విద్యాభ్యాసం మెరుగు పడటానికి ఉద్దీపకం వర్క్ బుక్-2 ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి పాఠశాలలో సక్రమంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చేత సాధన చేయించేలా ఎస్ సి ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఎస్సిఆర్పి లతో ఉద్దీపకం వర్క్ బుక్ -2 అమలు కార్యాచరణ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ జిపిఎస్ పాఠశాలల్లో ప్రవేశపెట్టడం వలన గిరిజన పిల్లల విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, ఈ సంవత్సరం జిపిఎస్ పిల్లలతో పాటు ప్రైమరీ స్కూల్లో చదివే పిల్లలకు కూడా విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్-2 ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. సంబంధిత ఎస్సిఆర్పిలు మీ పరిధిలోని జిపిఎస్ పాఠశాలలకు పర్యవేక్షణకు వెళ్ళినప్పుడు సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ టు విద్యార్థుల చేత చేయిస్తున్నది లేనిది గమనించాలని, విద్యార్థులు రాసిన వర్క్ బుక్ లను పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే ఉపాధ్యాయులతో చెప్పించి తప్పులు సరిదిద్దాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉద్దీపకం వర్క్ బుక్ పిల్లలకు నేర్పించే సాధన విషయంలో అలసత్వం వహించినట్లు తన దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 28, 29, 30 తేదీలలో ఏటీడీవో డివిజన్ల వారీగా టిఎల్ఎం మేళ ఉద్దీపకం వర్క్ బుక్ పై నిర్వహించడం జరుగుతుందని తప్పనిసరిగా ఈ మేళాలు విజయవంతం అయ్యేలా ఎస్ సి ఆర్ పి లు బాధ్యత వహించాలని అన్నారు. ఎస్ సి ఆర్ పి లు అందరూ నిజాయితీగా నిబద్ధతతో పనిచేయాలని, ఎస్సిఆర్పిల పనితీరు గురించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఎస్సిఆర్పిలతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఏసీఎంవోకు ఆదేశించారు. దసరా వరకు కచ్చితంగా ఉద్దీపకం వర్క్ బుక్ 2 నిర్వహణ కంప్లీట్ కావాలని, ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలను గుర్తించి వారిని టార్గెట్ గా చేసుకొని వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, జిపిఎస్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఎవరైనా మీ మాట వినకపోతే డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీకు కానీ ఏసీఎంఓ తెలియజేయాలని, ప్రతిరోజు ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా కార్యాలయానికి పంపించాలని అన్నారు. ఈ సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ టు అసైన్మెంట్ ఎగ్జామ్స్ ప్రైవేటు ప్రథం ఎన్జీవోస్ ద్వారా నిర్వహిస్తామని తెలుపుతూ దానికి తగినట్లు ఉద్దీపకం వర్క్ బుక్ టు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు ముందుగా చదువుకొని పూర్తిగా చదివిన తర్వాతనే విద్యార్థులకు బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసిఎంఓ రమేష్, ఎస్సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ 70వ చిరంజీవి జన్మదిన వేడుకలు..

### భారీ కేక్ కట్ చేసిన జనసేన అధ్యక్షుడు రహీం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలుగు చలనచిత్ర రంగంలో తన స్వయంకృషితో అంచలంచెలుగా ఎదిగి సినీ ఇండస్ట్రీని ఆయన వైపు మలుచుకున్న పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో జనసేన దిమ్మె వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రహీం మాట్లాడుతూ సినీ ప్రపంచంలో కోట్లాది అభిమానులను సంపాదించుకున్న ఏకైక కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి అని అన్నారు. బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ లాంటి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రాణదానం చేస్తున్న మెగాస్టార్ చిరంజీవి ఇటువంటి పుట్టిన రోజులను ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్లుగా నిలవాలి

### సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ డాక్టరు కె .వెంకటేశ్వర్లు

### మెడల్స్ బహుకరించిన సీఐ నాగ రాజు



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మందలపల్లి లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటల్ స్కూలు గ్రౌండ్స్‌లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగుతున్న జిల్లా జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌ను అశ్వరావుపేట సోషల్ వెల్ఫేరె ప్రిన్సిపల్ డాక్టరు కె .వెంకటేశ్వర్లు, సిఐ నాగరాజు ముఖ్య అతిథిలుగా హాజరై ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లడుతూ భద్రాద్రి జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్లుగా నిలవాలని ఆకాంక్షించారు.చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల తల్లితండ్రుల ప్రోత్సహాన్ని ఇవ్వటం అభిందననియమని, అదేస్ఫూర్తితో ఛాంపియన్ల గా నిలవాలిని కొరారు. అనంతరం అశ్వరావుపేట సిఐ పి.నాగరాజు మాట్లడుతూ క్రీడాకారులకు ప్రోస్తకాలు అందించటానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అశ్వరావుపేట సబ్ ఇనస్పెక్టర్ బి . సాయి కిశోరె రెడ్డి మాట్లడుతూ ఒక జిల్లా అథ్లెటు అంతర్జాతీయ,జాతియ స్థాయి పతకాలు సాదించటం ద్వారా జిల్లా పేరు గుర్తింపొవస్తుందని జిల్లాలో గిరిజన బాలబాలికల క్రీడలలో ప్రతిభ ఉన్నారని వారిని క్రిడలవైపు నడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ను కొరారు.అనంతరం పోటిలలో విజేతలకు ప్రిన్సిపల్ డాక్టరు కె.వెంకటేశ్వర్లు,సిఐ, ఎస్ఐ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు బహుకరించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ అధ్యక్షత వహించగా జిల్లా కోచ్ పి నాగేందర్ కోచ్ లు ,జన్ను గిరి ప్రసాద, డి.మల్లికార్జున, శ్వేత, ఎర్రయ్య పి .డి లు సున్నం రామరావు ,గొపాల్ ,సమ్మయ్య నిర్వహించారు.

# ఇనుప వంతెన నిర్మాణానికి ఉపయోగించిన సామాగ్రి ఎక్కడిది..? ఎవరిచ్చారు



### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** వంతెన నిర్మాణంలో జరిగిన అవకతవగదులపై సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ ఎంఆర్పిఎస్ కార్యదర్శి మేకల శ్యామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రెండో వార్డు, కాళీమాత తల్లి గుడి వెనక తాత్కాలిక ఇనుప బ్రిడ్జి నిర్మించుటకు ఉపయోగించిన పెద్దపెద్ద ఇనుప పైపులు మరియు పెద్ద గడర్స్, మరియు రాడ్స్ ఎక్కడి నుంచి తీసుకువచ్చి ఇనుప బ్రిడ్జి నిర్మించార నీ ప్రశ్నించారు. ఈ విషయమై సింగరేణి అధికారులను ఆర్టిఐ చట్టం కింద అడగడంతో తాము ఎలాంటి ఇనుప వస్తువులు ఇవ్వలేదని మాకు లిఖితపూర్వకంగా ప్రకారం తెలపడం జరిగినదనీ తెలిపారు. మరి ఇనుప సామాగ్రి ఎక్కడి నుంచి తెచ్చి, రెండవ వార్డులో ఇనుప వంతెన నిర్మించారో తేల్చాలని అన్నారు.వీటిపై సమగ్ర విచారణ జరిపి, అసలు ఇనుప వంతెన నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సింగరేణి విజిలెన్స్ శాఖ అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



### సింగరేణి సంస్థ ఎందుకు తప్పుకుంటుంది

ఇల్లందులపాడు చెరువు అలుగు ఇనుప వంతెన నిర్మాణానికి అక్కడి ప్రజల విజ్ఞప్తి మేరకు ఆనాటి జీఎం ఇనుప సామాగ్రిని అందించిన విషయం అందరికీ తెలుసు. అయితే ఎమ్మార్పీఎస్ నాయకులు ఇటీవల ఆర్టిఐ ద్వారా ఇనుప వస్తువుల వివరణ కోరగా అసలు తాము బ్రిడ్జి నిర్మాణం కోసం ఎలాంటి వస్తువులను ఇవ్వలేదని లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వడం గమనార్హం. ఆనాటి ఏరియా జనరల్ మేనేజర్ వంతెన వద్దకు వచ్చి పరిశీలించి ఇనప సామాగ్రి ఎంత కావాలో ఎస్టిమేట్ చేశారు. అనంతరం చెరువు అలుగు వద్దకు పంపించారు కూడా. ఈ సందర్భంగా దిగిన ఫోటోలు, వార్త కథనాలు కూడా ఉన్నాయి. మరి ఆర్టిఐ ద్వారా వివరణ కోరిన ఎమ్మార్పీఎస్ నాయకునికి ప్రస్తుత జనరల్ మేనేజర్ తాము ఎలాంటి సామాగ్రి ఇవ్వలేదని సమాధానం ఇవ్వడం అంతుపడటం లేదు.

# కళాశాలకు నూతన తరగతి గదులు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద.నాగక్రిష్ణ



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగక్రిష్ణ మాట్లాడుతూ కళాశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలన్నారు. వొకేషనల్ తరగతి గదులు , ఆర్ట్స్ విభాగం తరగతి గదులు శిధిలావస్థకు చేరుకున్నాయని వర్షం వస్తే గోడలకు నీరు చేరి ప్రమాదకరంగా ఉంటాయని ఇదే విధంగా కొనసాగితే గోడలు పూర్తిగా దెబ్బతిని విద్యార్థులు విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుందని వారు మండిపడ్డారు. శిధిలావస్థకు చేరిన తరగతి గదుల స్థానంలో నూతన తరగతి గదులు కేటాయించాలన్నారు. అలాగే కళాశాలలో చదువుకునే బాలురు రామవరం, లక్ష్మీదేవిపల్లిలో గల హాస్టల్స్ లో ఉంటున్నారు. అంత దూరం నుండి విద్యార్థులు కాలినడకన కళాశాలకు రావాల్సి వస్తోంది. కళాశాలకు దగ్గరలో బాయ్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సైన్సు విద్యార్థులకు సరైన ల్యాబ్ సౌకర్యం లేక విద్యార్థులు ప్రయోగాత్మకంగా కొత్త విషయాలను నేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొన్నది. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో 12 మందితో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కళాశాల అధ్యక్షకార్యదర్శులుగా హర్షవర్ధన్, సతీష్ లను, గర్ల్స్ కన్వీనర్ గా శ్యామలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రిశ్వంత్ , మౌలాలి, విఘ్నేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం లేనీ ఎమ్మెల్యే పర్యటన

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటనకు సమాచారం లేకుండా పట్టణ నాయకులు ఇష్టానుసారంగా ప్రవర్తించడం పట్ల ప్రజలు సందిగ్ధాన్ని వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రారంభించే దిశలో శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటనకు మీడియాకు, ప్రజలకు ఎటువంటి సమాచారం లేకపోవడంతో మండల మీడియా పట్టణ నాయకులు పై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జారె దృష్టికి తీసుకెళ్లిన నాయకత్వాన్ని సరైన మార్గంలో పెట్టకపోవడం దురదృష్టకరం ఎటువంటి సమాచారం లేకుండా ఎమ్మెల్యే జారే పర్యటనను కొనసాగించడం పట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు పథకాలు ప్రజలలోకి వెళ్లకపోవడం పట్ల రానున్న స్థానిక ఎన్నికలలో ఆ షాక్ కనిపించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# ఇనప వంతెన నిర్మాణంలో ఎలాంటి అవినీతి జరగలేదు

### మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక ఇల్లందులపాడు చెరువు అలుగు పై నిర్మించిన ఇనుప వంతెన నిర్మాణంలో ఎలాంటి అవినీతి జరగలేదని రెండో వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి స్పష్టం చేశారు. పాత ఇనుము దొంగిలించే అంత దౌర్భాగ్యం తనకు పట్టలేదని, సోషల్ మీడియాలో తనపై ఆరోపణలు చేస్తున్న వారు ఇనుప పైపులను దొంగిలించినట్లు నిరూపించాలని ఆమె సవాల్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం హాయంలో వైకుంఠ ధామ నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేసిందని, అయితే కాంట్రాక్టర్ రూ. 15 లక్షల పనులు మాత్రమే చేశారని అన్నారు. కావాలని తనపై బుదద చల్లడం తగదని, ప్రజల సొమ్మును తాను తింటే నిరూపించాలని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను కలిసి బ్రిడ్జి నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరగా రూ.20 లక్షలు మంజూరు చేశారని, అయితే బ్రిడ్జి నిర్మాణానికి సరిపోవని ఇంకా రూ.10 లక్షలు మంజూరు చేస్తేనే తీసుకుంటానని చెప్పి వచ్చానని ఆమె అన్నారు. మొత్తం రూ. 30 లక్షలను రాజ్యసభ సభ్యులు ఇస్తారన్న నమ్మకం తనకు ఉందని ఆమె అన్నారు.

# పిఆర్టియు నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నా

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** పిఆర్టియు సంఘంతో నాది పేగు బంధం అని, ఆ సంఘంలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పిఆర్ టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే జారి ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టియు సంఘం కుటుంబ సభ్యుడిని అని, సంఘం సభ్యుడిగా పనిచేసి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నానని, రాజకీయాల్లో మీ ఆదరభిమానాలతో శాసనసభ్యుడిగా రాణిస్తున్నానని, పిఆర్టియు రాష్ట్ర నాయకుడు, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో మంచి అనుబంధం ఉందని, ప్రభుత్వంతో వారికి సాహిత్యంగా ఉంటూ ఉపాధ్యాయ సమస్యల కోసం సహాయ సహకార అందిస్తానన్నారు. ఉపాధ్యాయ వర్గం గిరిజన ప్రాంతంలో తమ శక్తి వంచన లేకుండా విద్యాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. మండలంలోని కొండయిగూడెం పంచాయతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రవి రోడ్డు ప్రమాదంలో మృతి చందగా పిఆర్టియు సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా భీమా సౌకర్యంతో 1 లక్ష రూపాయలు చెక్క ను అగ్గి రవి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనలో ముందు ఉంటూ జిల్లాల సభ్యత్వాన్ని విరివిరిగా పెంచాలని, ఒక సంఘం నిర్మాణానికి సభ్యత్వ నమోదు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, సంఘ సభ్యత్వం పెంచేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పూనేం నరసయ్య, ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు, దశమ బాబు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, వై వెంకట్, భాస్కర్, కళావతి, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలోని డిగ్రీ కోర్సులను సద్వినియోగం చేసుకోండి

### మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** ఎంపీసి, బైపీసి పూర్తి చేసిన యువతి, యువకుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెంలోని డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ లో ఈ యేడాది నుంచి ప్రవేశపెడుతున్న బీఎస్సీ (జియాలజీ), బీఎస్సీ (ఎన్విరాన్మెంటల్ సైన్స్) డిగ్రీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా స్థాపించబడిన ఈ యూనివర్సిటీలో 3 ఏళ్ళ డిగ్రీ ప్రవేశాలు పొందే విద్యార్దులకు ఉచిత హాస్టల్ సౌకర్యం, పారిశ్రామిక సందర్శనలు, లైబ్రరీ, ల్యాబ్‌లు, విశాలమైన తరగతి గదులు, నిష్టాతులైన అధ్యాపకులతో బోధన జరుగుతుందన్నారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్దులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మన దేశంతో పాటు ఇతర దేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, ఓసి, మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన విధ్యార్దులు ఈ నెల 26 వ తేదీ వరకు యూనివర్సిటీ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాల కొరకు 9985137137, 8500378531 నంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# త్రివేణిలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం









**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో శ్రావణ మాసపు నాల్గవ శుక్రవారం పురష్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయని బృందం వారు అత్యంత భక్తి ప్రవత్తులతో పూజలు నిర్వహించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు సదా మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, నాగరత్మం పాల్గొన్నారు.

## కొమరారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ చంద్రభాను



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** - ఇల్లందు డీఎస్పీ చంద్రభాను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కాచినపల్లిలోని కొమరారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ సిబ్బంది కిట్‌బ్యాగులు, రికార్డులు, నేరాలకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ప్రతి నేరాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, వాగులు పొంగిపోవచ్చని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుండాల సీఐ యల్. రవీందర్, కొమరారం ఎస్సై పఠాన్ నాగుల్ మీరా ఖాన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వెన్న వేణు గోపాల్ జయంతి వేడుకలు





**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణం రామటాకీస్ ప్రాంతానికి చెందిన బొందుగుల శ్రీధర్ సోదరుడు స్వర్గీయ వేణుగోపాల్ వెన్న జయంతి వేడుకలను స్నేహితులు, కుటుంబసభ్యులు అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెన్న తమ మధ్య లేకపోయినా ఆయన చెరగని జ్ఞాపకాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని,భౌతికంగా తాను లేకపోయినా ఆయన సేవ దృక్పదం గొప్పదని తలుచుకున్నారు.స్వతహాగా పరోపకారి అయినటువంటి వెన్న రామటాకీస్ బస్తిలోపల ఎంతో మందికి సహాయ సహకారాలు అందించి అందరి కుటుంబాల్లో ఒక సభ్యుడై ఉండేవాడన్నారు. 2011 సం లో ఆకాల మరణం చెందిన వెన్న జన్మదినం ఆగస్టు 22ను గొప్పగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేసి వెన్నకు ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వెన్న కుమారుడు సాయి కిరణ్, సోదరుని కుమారుడు యశ్వంత్, స్నేహితులు కేకే శ్రీనివాస్, పీక కృష్ణ, కామేష్, బి శ్రీనివాస్, బుస్సి, నల్ల శ్రీను,రెడ్డి, గోవర్ధన్, తిరుమలేష్ లతో పాటుగా సోదరుడు శ్రీధర్, పాల్వంచ మిత్రులు భూక్యా వీరన్న, రవికుమార్ స్థానిక మిత్ర బృందం సయ్యద్ అహ్మద్, సాగర్,ఉమా, నజీర్, శేఖర్, శివ, పిల్లి కుమార్, తలుగు అశోక్, రమాకాంత్, నిజాం, వైల్డ్ ఫైర్ కన్న, హామీద్, వెంకట్, అజీమ్, సూరజ్, అమరేందర్, కిమ్, కేకే మున్న, ఈశ్వర్ బస్తి ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని ఓరుగంటి తరుణ సాయి..

### విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే, ఎంఈఓ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్ర స్థాయి హకీంపేట క్రీడా పాఠశాలకు మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని ఓరుగంటి తరుణ సాయి ఎంపికైందని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలకు ఎంపిక అయిందన్నారు. శుక్రవారం మండల పర్యటనలో భాగంగా అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలం నుండి క్రీడ పాఠశాలకు ఎంపికైన తరుణ సాయిని అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. తరుణ



సాయి, తల్లిదండ్రులు హుస్సేన్- పద్మను గ్రామ పెద్దలు కొత్తూరు వెంకటేశ్వరరావు, మరకల లక్ష్మారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనుల జాతర





### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### పశువుల షెడ్,అజోలా ప్లాంటేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన అధికారులు

### నూతన పనులకు శ్రీకారం చుడతామన్నఎమ్మెల్యే

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. శుక్రవారం పడమటి నర్సాపురం గ్రామంలో జరిగిన పనుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రూ 90వేల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల షెడ్,అజోల్లా ప్లాంటేషన్ ను ప్రారంభించారు.పశువుల షెడ్ ఏర్పాటు చేసిన రైతుతో మాట్లాడి జాగ్రత్తగా పశుపోషణ నిర్వహించాలని తెలిపారు.అనంతరం మండల ఎంపీడీవో తాళ్లూరి రవి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టబోయే పనులు తెలియ పరచడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివరిస్తూ వైరా నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించి రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.రైతు భరోసాతొ రైతులకు పంటసాయం అందించి ఆదుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి పథకంతో ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అందిస్తున్నామని, వంటగ్యాస్ కు రూ 500 లకే సబ్సిడీని మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల కలలు సహకారం చేస్తున్నామని,ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణి చేస్తున్నామని,సన్న బియ్యం పంపిణీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్తిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు.వైరా నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ స్కూల్ ను ప్రారంభించామని,నియోజకవర్గ పరిధిలోని మండలాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు.పనుల జాతర కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను అధికారులు ప్రజలకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తాళ్లూరి రవి, తహశీల్దార్ టి శ్రీనివాస్,ఎస్సై బాదావత్ రవి,విద్యుత్ శాఖ ఎడిఈ రవి,ఎంపీఓ తులసిరామ్, ఏపీఓ రవికుమార్, ఇరిగేషన్ ఏఈ మీనా,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాస్మీన్,పశు వైద్యాధికారి బద్దులాల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు,ఎఫ్ఆర్ఓ జి ప్రసాదరావు,మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ లు దుద్దుకూరి మధుసూదన్ రావు,పొన్నెకంటి సతీష్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు రొకటి సురేష్,పాపిన్ని జనార్దన్, లేళ్ల గోపాలరెడ్డి,లచ్చు నాయక్, ఆర్కె నాయుడు, హరీష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.